జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 30 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 176 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 09:10:51 వరకు నక్షత్రంధనిశ్ఠ - 26:16:19 వరకు కరణంవణిజ - 09:10:51 వరకు, విష్టి - 21:34:15 వరకు పక్షంశుక్ల యోగంశోభన - 07:55:29 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

**ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్‌లలో పర్యటించనున్న మోడీ**

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్దం అయ్యారు. రెండు దేశాల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రధాని మోదీ ఉజ్బెకిస్తాన్‌లో ద్వైపాక్షిక పర్యటన చేయనున్నారు. తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై

మిగతా 2లో..

## కౌశిక్ రెడ్డి వ్యవహారంపై ఎథిక్స్ కమిటీ పరిశీలన

**వచ్చే సమావేశానికి కడియంను కూడా పిలవాలని నిర్ణయం**

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): శాసనసభ ఎథిక్స్ కమిటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అంశంపై చర్చ జరిగింది. ఛైర్మన్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన ఎథిక్స్ కమిటీ శనివారం సమావేశమైంది. ఈ భేటీలో

మిగతా 2లో..



# కన్నీటి వ్యధలు

- విషాదాన్ని మిగిల్చిన ఆకస్మిక వరదలు
- భారీగా పెరిగిన మృతుల సంఖ్య
- ఇప్పటికే 600 దాటిన మృతుల సంఖ్య
- వరదల్లో మరో 2400 మంది గల్లంతు
- బురదలో, శిథిలాల మధ్య మృతదేహాలు
- అనేక చోట్ల దెబ్బతిన్నపలు భవనాలు
- నేపాల్ లోని టిబెట్‌లోనూ అదే దుస్థితి
- 554 మంది గల్లంతు, ఏడుగురు మృతి
- ముమ్మరంగా సహాయక చర్యలు



హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): ఆసుపత్రుల వెలుపల గోడలకు అంటించిన మృతుల ఫొటోలను చూస్తూ కన్నీరుమున్నీరు అవుతున్న జనాలు. తమ సామగ్రి కోసం బురదలో, శిథిలాల మధ్య వెతుకుతున్న కుటుంబాలు. దెబ్బతిన్న భవనాల గుండా పసిబిడ్డను ఎత్తుకొని వెళ్తున్న ఓ బాధిత మహిళ. శిథిలాల మధ్య పడి ఉన్న ఓ కుక్క కళేబరం. నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు సృష్టించిన బీభత్సానికి ఇవి కొన్ని సజీవ సాక్ష్యాలు. మరోవైపు రోజులు గడుస్తున్న కొద్దీ గల్లంతైన వారి బంధువుల్లో ఆశలు ఆవిరి అవుతున్నాయి. మరోవైపు సహాయక బృందాలు అత్యంత ప్రతికూల వాతావరణంలోనూ ప్రాణాలకు తెగించి బాధితుల కోసం గాలిస్తున్నాయి. బుధవారం నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు ఒక్కసారిగా గ్రామాలు, పట్టణాలను ఊడ్చేసింది. వరద ఉద్ధృతికి ఇళ్లు, వాహనాలు, రోడ్లు, వంతెనలు అన్నీ కొట్టుకుపోయాయి. జలవిద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పెను విపత్తు నుంచి కోలుకోవడానికి ఇప్పుడు నేపాల్ తీవ్రంగా శ్రమిస్తోంది. శనివారం నాటికి నేపాల్‌లో మృతుల సంఖ్య 600 దాటగా, మరో 2400 మంది గల్లంతయ్యారు. పైగా

మిగతా 12లో..

## ఎస్ఐఆర్ గడువు పొడిగించండి

- 92.86 లక్షల ఓట్ల తొలగింపుపై సమగ్ర పరిశీలన
- సర్ గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలి
- ఓటర్ల జాబితాలను బహిరంగంగా చదవాలి
- నోటీసు ఇవ్వకుండానే ఓట్లను తొలగించారు
- హెల్ప్‌డెస్క్‌లకు పూర్తి సహకారం ఇస్తాం
- నియోజకవర్గానికి 78 వేలకుపైగా నోటీసులు
- కేంద్ర ఎన్నికల సంఘానికి సిఎం రేవంత్ రెడ్డి లేఖ



హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అభ్యంతరాలు,క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని కోరుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. అక్టోబర్ 19తో గడువు ముగుస్తున్నందున మరో 4 వారాలు పెంచాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున గడువు పెంచాలని కోరారు. 'సర్'కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. ఓటర్ల పరిశీలనలో అనేక లోపాలు ఉన్నాయని, ఇళ్లు మారితే నోటీసు ఇవ్వకుండా ఓట్లు తొలగించవద్దని కోరారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ జాబితాను కనీసం

మిగతా 12లో..

## తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

**చిన్ననీటి పారుదల వ్యవస్థను బలోపేతం చేయాలి**

**సిఎం రేవంత్ రెడ్డికి రైతు కమిషన్ నివేదిక**

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): తెలంగాణలో చెరువుల పరిరక్షణ, చిన్న నీటిపారుదల వ్యవస్థ బలోపేతం దిశగా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కీలక సూచనలు చేసింది. చిన్న నీటిపారుదల వ్యవస్థను ప్రత్యేకంగా పునరుద్ధరించడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే సాంకేతిక విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించింది. చిన్న, పెద్ద నీటిపారుదల వనరులను సమన్వయం చేస్తూ కమాండ్ ఏరియా

మిగతా 12లో..



# నేడు నీట్ పిజి ఎంట్రెన్స్ టెస్ట్

- పటిష్ట ఏర్పాట్లు చేసిన వరంగల్ పోలీసులు
- నీట్ పరీక్షకు ఒకరోజు ముందు విషాదం
- విషం తాగి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని

వరంగల్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ పీజీ–2026 పరీక్షల నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరరాదని ఆమె సూచించారు. ఈ ప్రాంతాల్లో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. మైకులు, డీజేలతో ఊరేగింపులకూ అనుమతి ఉండదన్నారు. పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాల పరిసరాల్లోని

మిగతా 2లో..

## 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**సర్క్యులర్ విడుదల చేసిన కార్యదర్శి**

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): తెలంగాణ శాసనసభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్కులర్ జారీ చేశారు. సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటల నుంచి సభలు ప్రారంభమవుతాయని పేర్కొంటూ అసెంబ్లీ అధికారులు శాసనసభ సభ్యులతో పాటు శాసన మండలి సభ్యులకు కూడా సమాచారాన్ని అందిస్తూ సర్కులర్‌ను పంపించారు. తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ

మిగతా 2లో..



## ఎంఐఎం ఎమ్మెల్సీ రహ్మత్ సస్పెన్షన్

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): ఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్‌పై పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..

గోల్ఫ్ టూరిజం హబ్‌గా

# తెలంగాణ

**బ్యాండ్ అంబాసిడర్‌గా కపిల్ దేవ్**

**మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి**



హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించు కుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. శామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక, క్రీడా రంగంలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా క్రీడలు, పర్యాటక రంగాలు రెండింటినీ మిళితం చేస్తూ తెలంగాణను 'గోల్ఫ్ టూరిజం హబ్'గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన షామీర్‌పేట

మిగతా 2లో..

## భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు

**22ఎ భూములపై త్వరలోనే కార్యాచరణ**

**పార్టీ నేతలతో బిజెపి చీఫ్ రామ్ సమీక్ష**



హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): తెలంగాణలో తమ పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కసరత్తులు చేస్తోంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తమ గొంతుకను వినిపిస్తోంది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన ఫీజు బకాయిల చెల్లింపు కోసం ఇటీవల దీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. మరో రెండు పోరాటాలకు బీజేపీ నాయకులు సన్నద్ధమవుతున్నారు. 22–ఏలో చేర్చిన

మిగతా 2లో..

## ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

**కేబినేట్ పునర్వ్యవస్థీకరణతో కొత్తదనం తేవాలి**

**మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు.



ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి

మిగతా 2లో..

# సంపాదకీయం

## నేపాల్‌లో సవాల్‌గా సహాయక చర్యలు!

నేపాల్‌ను అతలాకుతలం చేసిన భారీ ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఇప్పుడా చిన్న దేశం కోలుకోవడానికి సవత్సరాలు పట్టవచ్చు. ఊళ్లకు ఊళ్లు ధ్వంసం కావడంతో మళ్లీ పునర్నిర్మాణం అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం టూరిజం ప్రధాన వనరుగా ఉన్న నేపాల్ ఆర్థికంగా పెద్దగా బలపడడ్ దేశం కాదు. మౌళిక వసతులు అంతంత మాత్రమే. ఈ క్రమంలో తొలుత బురద తొలగింపు, గల్లంతయిన వారి గుర్తింపు ప్రధాన సమస్యగా మారింది. వరదల కారణంగా మృతుల సంఖ్య 600 దాటగా, మరో 2,500 మందికి పైగా ఆచూకీ లేకుండా పోయారు. దీంతో సహాయక చర్యలకు మరో పెద్ద సమస్య ఎదురైంది. వరదల్లో మరణించిన వారి మృతదేహాలను భద్రపరిచేందుకు దేశంలోని మార్చురీల్లో సరిపడా స్థలం లేకపోవడంతో అధికారులు తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నారు. భారత్, చైనా మధ్య ఉన్న భూపరివేష్టిత దేశమైన నేపాల్‌లోని మార్చురీలన్నింటి కలిపి సామర్థ్యం సుమారు 350 మృతదేహాలు మాత్రమే. అయితే మృతుల సంఖ్య ఇప్పటికే 600 దాటడంతో ఆసుపత్రులు, మార్చురీలు మృతదేహాలను భద్రపరచడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వరదల తర్వాత కూడా 2,500 మందికి పైగా గల్లంతైనవారు ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. గల్లంతైన వారి కుటుంబ సభ్యులు వచ్చి తమ బంధువులను గుర్తించే వరకు మృతదేహాలను భద్రపరిచేందుకు ప్రభుత్వం తాత్కాలిక కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. నేపాల్ పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సహాయక బృందాలు మృతదేహాలను వెలికితీసిన వెంటనే వాటి క్లోజ్‌అప్ ఫొటోలను తీస్తున్నారు. మృతదేహం స్పష్టంగా కనిపించకపోతే ముందుగా శుభ్రం చేసి, అనంతరం బాడీ బ్యాగ్‌కు ప్రత్యేక గుర్తింపు ట్యాగ్‌ను అమర్చుతున్నారు. ఆ తర్వాత వాటిని తాత్కాలిక భద్రపరిచే కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ తాత్కాలిక కేంద్రాల్లో ఉష్ణోగ్రతను సుమారు 0 డిగ్రీల వద్ద ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గల్లంతైన వారి బంధువులు సమాచారం కోసం వచ్చినప్పుడు, ఇప్పటివరకు వెలికితీసిన మృతదేహాల ఫొటోలను వారికి చూపిస్తున్నారు. కుటుంబ సభ్యులు తమ బంధువును గుర్తిస్తే, అవసరమైన అధికారిక పక్రియలను పూర్తి చేసిన అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగిస్తున్నారు. మృతదేహాల గుర్తింపులో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగానే ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఫింగర్ ప్రింట్, డిఎన్ఎ నమూనాల సేకరణ ముఖం ద్వారా గుర్తింపు సాధ్యం కాని మృతదేహాల విషయంలో పోలీసులు ఇప్పుడు వేలిముద్రలు, ఇతర నమూనాలను సేకరిస్తున్నారు. బంధువులు వెంటనే గుర్తించలేని పరిస్థితుల్లో కూడా భవిష్యత్తులో శాస్త్రీయ పద్ధతుల ద్వారా మృతదేహాల ను గుర్తించేందుకు ఈ నమూనాలు ఉపయోగ పడతాయి. బంధువులు లభించకపోయినా లేదా మృతదేహాన్ని గుర్తించలేకపోయినా వాటిని నిరవధికంగా నిల్వ ఉంచడం సాధ్యం కాదు. అందుకే ముందుగానే వేలిముద్రలు, డిఎన్ఎ నమూనాలు సేకరించి, మార్గదర్శకాల ప్రకారం స్థానిక అధికారుల సహకారంతో మృతదేహాలను ట్యాగ్‌లతో నిర్దేశిత ప్రదేశాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాల నిర్వహణ కోసం నేపాల్‌లో 2021 ప్రత్యేక చట్టం అమల్లో ఉన్నాయి. జిల్లా పోలీస్ చీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీలు గుర్తు తెలియని, బంధువులు ఎవరూ కలెయిమ్ చేయని మృతదేహాలను నిర్వహిస్తాయి. అయితే ప్రస్తుతం వరుసగా మృతదేహాలు వస్తుండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని అధికారులు చెబుతున్నారు. దీంతో జిల్లా స్థాయి కమిటీలు కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాయి. వరదల్లో గల్లంతైన 2,500 మందికి పైగా వ్యక్తుల కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ప్రస్తుతం అధికారికంగా మృతుల సంఖ్య 616కి చేరినట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ మరిన్ని మృతదేహాలు వెలికితీయడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పరిస్థితి తీవ్రంగా మారడంతో నేపాల్ విదేశీ సహాయాన్ని స్వీకరించేందుకు అంగీకరించింది. ముఖ్యంగా భారత్, చైనాకు చెందిన సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలు స్థానిక అధికారులకు సహాయం చేసేందుకు అనుమతిస్తున్నారు. అంతర్జాతీయ సమాజం నుంచి వచ్చిన ఒత్తిడి, గల్లంతైన విదేశీ పౌరుల కుటుంబాల ఆందోళనల నేపథ్యంలో పరిమిత సంఖ్యలో నిపుణులను, సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలను నిర్దిష్ట ప్రాంతాల్లోకి అనుమతిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం తెలిపింది. భారీ వరదల కారణంగా ప్రాణనష్టం మాత్రమే కాకుండా, మృతదేహాల గుర్తింపు, భద్రపరచడం, కుటుంబ సభ్యులకు అప్పగించడం వంటి పక్రియలు కూడా అధికారులకు పెద్ద సవాలుగా మారాయి. 600కు పైగా మరణాలు, 2,500 మందికి పైగా గల్లంతు, మార్చురీల పరిమిత సామర్థ్యం నేపాల్‌లో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తున్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల గుర్తింపు, కుటుంబాల పునరేకీకరణ ఇప్పుడు అధికారులకు అత్యంత కీలకమైన పనిగా మారింది.

## గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

సమీపంలోని జవహర్‌నగర్‌లో దాదాపు 130 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ గోల్ఫ్ కోర్సును నిర్మించనున్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే క్రీడాకారులను, పర్యాటకులను ఆకట్టుకునేలా దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయనున్నారు. దీంతోపాటు, ప్రకృతి అందాలకు నిలయమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సును అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో ఈ రెండింటిని నిర్మించి, పర్యాటకులకు ఉన్నత స్థాయి వసతులను కల్పించనున్నారు. భారీ ప్రాజెక్టులతో పాటు తెలంగాణ పర్యాటక , క్రీడారంగాలను ప్రపంచస్థాయిలో ప్రచారం చేసేందుకు ప్రముఖ భారతీయ క్రికెట్ దిగ్గజం, గోల్ఫ్ క్రీడాభిమాని కపిల్ దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయనకున్న ప్రపంచవ్యాప్త గుర్తింపు ద్వారా విదేశీ పర్యాటకులను, పెట్టుబడిదారులను తెలంగాణ వైపు ఆకర్షించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి కేవలం పర్యాటక ఆదాయం మాత్రమే కాకుండా, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విదేశీ పర్యాటకుల రాకతో హోటల్, రవాణా రంగాలకు కూడా మహర్దశ పడుతుంది. ప్రకృతి సౌందర్యం, ఆధునిక క్రీడా వసతుల మేళవింపుతో తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

## భవిష్యత్ పోరాటాలపై బిజెపి కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

భూమి సంబంధించిన బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల 5,6 తేదీల్లో టీబీజేపీ నేతలు మరో దీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాంచందర్ రావు



అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో 22-ఏ వ్యవహారంపై చేసే దీక్షపై సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. దీక్షకు సంబంధించిన కార్యాచరణపై రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీ బలాబలాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీని బలోపేతం చేసే దిశలో భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం అనంతరం బీజేపీ తదుపరి కార్యాచరణపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి అసెంబ్లీ వరకు రైతుయాత్ర చేపట్టేందుకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ సిద్ధమవుతున్నారు.

# నేరంపై నిఘా సరే.. 'అ' ముద్ర ఎందుకు?...

పోలీస్‌స్టేషన్ గడప తొక్కిన పౌరుడికి ముందుగా కనిపించాల్సింది భయం కాదు.. చట్టం తన మాట వింటుందనే భరోసా. నేరంపై సమాచారం అందినప్పుడు పోలీసు వ్యవస్థ ఎలా స్పందిస్తుందన్నదే చట్టబద్ధ పాలనకు తొలి పరీక్ష. నేరాన్ని అరికట్టేందుకు పోలీసు నిఘా అవసరమే. కానీ నిఘా పేరుతో పౌరుడిపై శాశ్వత అనుమానపు ముద్ర వేయడం ప్రజాస్వామ్య పోలీసింగ్ లక్ష్యం కాదు. 2024 జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిన భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, 2023లోని 173వ అధికరణం గుర్తించదగిన నేరాలకు సంబంధించిన సమాచార నమోదు ప్రక్రియను నిర్దేశించింది. అదే సమయంలో, చట్టంలో పేర్కొన్న నిర్దిష్ట పరిస్థితుల్లో ప్రాథమిక విచారణకు కూడా అవకాశం కల్పించింది.



లలితా కుమారి తీర్పు గుర్తించదగిన నేరం వెల్లడైనప్పుడు ఎఫ్ఐఆర్ నమోదుకు సంబంధించిన ప్రాథమిక సూత్రాన్ని బలపరిచింది. అయితే ఫిర్యాదు నమోదవడం నేరం రుజువైనట్టుకాదు. ఫిర్యాదు ఆరోపణను ముందుకు తెస్తుంది.. ఎఫ్ఐఆర్ దర్యాప్తుకు మార్గం వేస్తుంది.. సాక్ష్యాల పరిశీలన, న్యాయమైన విచారణ అనంతరం న్యాయస్థానమే నేర బాధ్యతపై నిర్ణయం తీసుకుంటుంది. అందుకే బాధితుడి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయడం ఎంత తప్పో, ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తిని విచారణ పూర్తికాకముందే నేరస్థుడిగా ముద్ర వేయడం కూడా అంతే అన్యాయం. చట్టబద్ధ పోలీసింగ్‌కు మొదటి సూత్రం ఇదే.. ఫిర్యాదుకు స్పందన ఉండాలి.. కానీ తీర్పు మాత్రం చట్టబద్ధ ప్రక్రియ ద్వారానే రావాలి.

### యాంత్రికంగా రౌడీ షీట్ వద్దు.. చట్టబద్ధ నిరూపణే ముఖ్యం!

ప్రజా శాంతి, భద్రతకు ముప్పు కలిగించే నేరాలను అరికట్టడం పోలీసుల ప్రధాన బాధ్యతల్లో ఒకటి. ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు అవసరమైన చోట చట్టబద్ధ నిఘా ఉండాల్సిందే. అయితే తెలంగాణలో రౌడీ షీట్లకు సంబంధించిన న్యాయపరమైన చర్చలో పోలీస్ స్టాండింగ్ ఆర్డర్ 601 ఒక ముఖ్యమైన ప్రమాణాన్ని సూచిస్తోంది. ప్రజా శాంతి, ప్రజా భద్రతకు భంగం కలిగించే నేరాలను అలవాటుగా చేసే, ప్రయత్నించే లేదా సహకరించే వ్యక్తులను నిర్దిష్ట పరిస్థితుల్లో రౌడీలుగా వర్గీకరించి రౌడీ షీట్ ప్రారంభించే అవకాశం ఉందని ఆ నిబంధన పేర్కొంటోంది. ఇక్కడ కీలకమైన పదం "అలవాటుగా". తెలంగాణ హైకోర్టు తీర్పులు కూడా ఈ పదాన్ని యాంత్రికంగా ఉపయోగించరాదని స్పష్టం చేశాయి. ఒకటి లేదా కొన్ని విడివిడిగా నమోదైన కేసుల ఆధారంపైనే ఎవరినైనా అలవాటు నేరస్థుడిగా నిర్ధారించడం సరిపోదని, సంబంధిత వాస్తవాలు మరియు నిరంతర ప్రవర్తనకు సంబంధించిన ఆధారాలను పరిశీలించాల్సి ఉంటుందని తీర్పుల్లో పేర్కొన్నారు. 2026లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పులో కూడా రౌడీ షీట్‌ను సాధారణంగా లేదా యాంత్రికంగా ప్రారంభించడం, కొనసాగించడం సముచితం కాదని, సంబంధిత నిబంధనలు, వ్యక్తి ప్రవర్తన, ప్రజా శాంతికి వాస్తవ సంబంధం వంటి అంశాలను పరిశీలించాలని స్పష్టం చేసింది. అంటే పోలీసులకు అధికారం ఉంది కాబట్టి ప్రతి ఆరోపణ శాశ్వత ముద్రగా మారదు. అధికార వినియోగానికి చట్టబద్ధ కారణం, సంబంధిత ఆధారం, సముచితమైన నిర్ణయం అవసరం.

### పరిమితి లేని అధికారం.. పౌర స్వేచ్ఛకు ముప్పు!

'మలక్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ అండ్ హర్యానా' కేసులో సుప్రీంకోర్టు నేర నిరోధక చర్యల్లో పోలీసు నిఘా అవసరాన్ని పూర్తిగా తిరస్కరించలేదు. నేరాన్ని నిరోధించడం పోలీసు వ్యవస్థ యొక్క ముఖ్యమైన బాధ్యతేనని అంగీకరించింది. కానీ ఆ అధికారం పౌరుడి వ్యక్తిగత స్వేచ్ఛ, గౌరవం, చట్టబద్ధ హక్కులపై పరిమితులేని జోక్యానికి అనుమతి కాదనే న్యాయసూత్రం కూడా అంతే ముఖ్యమైనది. నిఘా చట్టబద్ధ నియమాలు, విధానపరమైన రక్షణల పరిధిలో ఉండాలి. అధికారం ఏకపక్షంగా లేదా అనవసరంగా వినియోగించబడితే న్యాయపరమైన పరిశీలనకు అవకాశం ఉంటుంది. ఇటీవలి తెలంగాణ హైకోర్టు తీర్పులు కూడా రౌడీ షీట్‌ను కొనసాగించడానికి కేవలం సాధారణ ఆరోపణలు సరిపోవని, సంబంధిత వాస్తవాలు మరియు స్పష్టమైన ఆధారాలపై సమర్థ అధికారి తన నిర్ణయాన్ని తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాయి. ఇదే సందర్భంలో కె.ఎస్. పుట్టస్వామి తీర్పు గుర్తించిన వ్యక్తిగత గోప్యత, స్వేచ్ఛకు సంబంధించిన రాజ్యాంగ రక్షణలను కూడా విస్మరించలేం. అందుకే నేర నియంత్రణకు అవసరమైన నిఘా, పౌరుడి ప్రాథమిక హక్కులు పరస్పర శత్రువులు కావు. అసలు ప్రజాస్వామ్య పరీక్ష ఏమిటంటే.. అధికారానికి చట్టం ఉందా? ఆ అధికార వినియోగానికి కారణం ఉందా? ఆ కారణానికి ఆధారం ఉందా? ఆ ఆధారాన్ని పరిశీలించే జవాబుదారీతనం ఉందా? ఈ నాలుగు ప్రశ్నలకు సమాధానం ఉన్నప్పుడే పోలీసు చర్యపై ప్రజలకు విశ్వాసం ఏర్పడుతుంది.

### అధికారం ప్రజల భద్రతకే.. శాశ్వత అనుమానానికి కాదు!

అసలు ప్రశ్న పోలీసు అధికారాన్ని తగ్గించాలా అన్నది కాదు.. ఆ అధికారాన్ని ప్రజల భద్రత కోసం ఎంత చట్టబద్ధంగా, ఎంత బాధ్యతా యుతంగా వినియోగించాలి అన్నదే. వాస్తవమైన, ప్రస్తుత పరిస్థితులకు సంబంధించిన ప్రజా శాంతి లేదా భద్రతా ముప్పు ఉంటే చట్టం అనుమతించిన మేరకు పోలీసు చర్య ఉండాలి. బాధితుడి ఫిర్యాదుకు స్పందన ఉండాలి.. నేరానికి ఆధారాలు ఉంటే దర్యాప్తు కొనసాగాలి.. ప్రజల భద్రతకు అవసరమైన చోట నిఘా ఉండాలి. అదే సమయంలో ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తికి నిష్పక్షపాత దర్యాప్తు, చట్టబద్ధ ప్రక్రియ, న్యాయపరమైన పరిహారం అందుబాటులో ఉండాలి. ఒక ఆరోపణ, ఒక కేసు లేదా గత సంఘటన ప్రతి సందర్భంలోనూ పౌరుడి జీవితాంతం గుర్తింపుగా మారకూడదు. ప్రతి నిర్ణయం వర్తించే చట్టం, సంబంధిత నిబంధనలు, తాజా వాస్తవాలు, ఆయా కేసుల ప్రత్యేక పరిస్థితుల ఆధారంగానే ఉండాలి. పోలీసింగ్ బలం నిఘా ఎంత విస్తరించిందన్నదిలో కాదు.. ప్రతి చర్యను చట్టం ముందు సమర్థించగల కారణబద్ధతలో ఉంది. నేరంపై నిఘా కొనసాగాలి.. కానీ అనుమానం జీవితంపై శాశ్వత ముద్రగా మారకూడదు. అధికారం పనిచేయాలి.. బాధ్యత దానికి తోడుగా నడవాలి.. ప్రజా భద్రతను కాపాడుతూనే పౌర గౌరవాన్ని రక్షించాలి. అప్పుడే పోలీస్‌స్టేషన్ భయానికి చిరునామాగా కాకుండా భద్రతకు కేంద్రంగా, న్యాయానికి తొలి మెట్టుగా, రాజ్యాంగ విలువలను కాపాడే ప్రజాస్వామ్య సంస్థగా నిలుస్తుంది.

వ్యాసకర్త :-
ఆరెల్లి మల్లేష్ అడ్వకేట్ ఎం.ఏ, బిఎడ్, ఎల్ ఎల్ ఎం
పోన్ నెంబర్ 9908702418

# నేడు నీట్ పిజి ఎంట్రెన్స్ టెస్ట్

మొదటిపేజీ తరువాయి..

ఇంటర్నెట్ కేంద్రాలు, జిరాక్స్ దుకాణాలు, స్టేషనరీ షాపులను మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తుతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ కోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిఘాను మరింత పెంచామని, అవసరమైన సమాచారం సేకరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షల సజావు నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కమిషనర్ ఎన్. శ్వేత విజ్ఞప్తి చేశారు.

నీట్ పీజి పరీక్షకు ఒకరో.జు ముందు నగరంలో విషాదం చోటుచేసుకుంది. నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో విషాద ఘటన జరిగింది. నీట్ పీజీ అభ్యర్థిని ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని అపరాజిత హాస్టల్‌లో ఉంటూ నీట్ పీజీకి ప్రిపేర్ అవుతున్న యువతి విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఆదివారం నీట్ పీజీ పరీక్ష అనగా.. మనస్తాపంతో కర్నూలుకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని యశ్విత ప్రాణాలు తీసుకుంది. గత ఆరు నెలలుగా యువతి హైదరాబాద్‌లో ఉంటూ 'నీట్ పీజీ' పరీక్షకు ప్రిపేర్ అవుతోంది. మృతురాలు కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విద్యార్థిని మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## ముఖ్యమంత్రిని పనిచేసుకోనివ్వాలి

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమశిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయకపోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్దిదారులకే వాటిని అందించాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.



## ఎంఐఎం ఎమ్మెల్సీ రహ్మాత్ సస్పెన్షన్

మొదటిపేజీ తరువాయి..

ఆయన పార్టీ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేసినట్లు పార్టీ జాయింట్ సెక్రటరీ ఎస్ఏ హుస్సేన్ అన్వర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మిర్జా రహ్మాత్ బేగ్ తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా పత్రాన్ని వెంటనే శాసన మండలి ఛైర్మన్‌కు సమర్పించాలని ఆదేశించారు. నాలుగు రోజుల క్రితం అత్తాపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారని రహ్మాత్ బేగ్‌పై ఆరోపణలు వచ్చాయి. అయితే.. ఈ ఆరోపణలే పార్టీ నిర్ణయానికి కారణమని ఎంఐఎం అధికారికంగా వెల్లడించలేదు. ప్రస్తుతం ఆయనపై పార్టీ తీసుకున్న చర్య రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ప్రధాని మరోమారు విదేశీ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

కీలక చర్చలు జరగనున్నాయి. ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి ఇది నాలుగో పర్యటన కానుంది. ఈ పర్యటనలో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారంపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి. భారత్ 'విక్షిత్ భారత్ 2047' అభివృద్ధి దార్శనికతతో పాటు ఉజ్బెకిస్తాన్ 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి ప్రణాళికలపై కూడా ఇరు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి జరగనుంది. భవిష్యత్‌లో ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించనున్నారు. తాష్కెంట్‌లో ప్రధాని మోదీ పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించడంతో పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించనున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్‌కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఎస్‌సీఓ 25వ వార్షికోత్సవం సందర్భంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగనుంది. 2017 నుంచి భారత్ ఎస్‌సీఓలో పూర్తి సభ్యదేశంగా కొనసాగుతోంది.

ఎస్‌సీఓ సమావేశంలో భద్రత, అనుసంధానం, ప్రాంతీయ సహకారం, అభివృద్ధి అవకాశాలపై భారత ప్రాధాన్యతలను ప్రధాని మోదీ ప్రస్తావించనున్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీఓ సభ్యదేశాల నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అలాగే కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరిగే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరుకానున్నారు. మధ్య ఆసియా సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే ఈ క్రీడలు ప్రాంతీయ సాంస్కృతిక సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

## కౌశిక్ రెడ్డి వ్యవహారంపై ఎథిక్స్ కమిటీ పరిశీలన

మొదటిపేజీ తరువాయి..

పలు పార్టీలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డిపై చేసిన అభియోగాలు తొలగించాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కడియం శ్రీహరిని ఉద్దేశించి చేయి చూపించి బెదిరించారని, అసభ్య పదజాలంతో దూషించారని కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ సభ్యులు రెండు అభియోగాలు మోపారు. వీడియోలో సైగలు తప్ప వాయిస్ లేదని, ఇతర సభ్యుల వ్యాఖ్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. వివరణ చెప్పుకోవడానికి కౌశిక్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ సభ్యులు కోరారు. మరోవైపు.. సభా హుందాతనాన్ని గౌరవించాలని కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దంటే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌశిక్‌రెడ్డిపై అభియోగాలు వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్, భాజపా సభ్యులు ప్రతిపాదించారు. ఎథిక్స్ కమిటీలో కూడా భాజపా, బీఆర్ఎస్ కలిసే పనిచేస్తున్నాయని కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. వచ్చే సమావేశానికి కౌశిక్‌రెడ్డి, కడియం శ్రీహరిని పిలవాలని ఎథిక్స్ కమిటీ నిర్ణయించింది.

## 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

సమావేశాలు సెప్టెంబర్‌లోనే నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి ఈ చర్చలో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలను లోతుగా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారనున్నాయి.

TRINITY COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Autonomous Institution - UGC, Govt. of India)
Affiliated to JNTU Hyderabad, Approved by AICTE,
Programmes Accredited by NAAC 'B++' Grade.
ESTD - 2008
VILL:BOMMAKAL MDL & DIST KARIMNAGAR -505001

TGICET INSTITUTIONAL SPOT ADMISSIONS - MBA - 2026-27
Eligible candidates who have not taken admission anywhere so far with TGICET Rank can attend Institutional Spot Admissions for available vacancies in:
MBA
Candidates should submit the application on or before 04.09.2026.
Spot admissions at Institution: 04.09.2026.
The selected candidates are required to submit all original certificates and to Processing Fee as mentioned below:
TGICET-2026 Qualified Candidates : Rs. 1,300/-
TGICET-2026 Not Qualified Candidates : Rs. 2,100/-
Note: Fee Reimbursement not applicable for Spot Admissions. Principal
9550881199 - 9849058876

## విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జిల్లా కన్వీనర్‌గా రాథోడ్ రమేష్

- కో-కన్వీనర్‌గా పొత్తె రాజు నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పి. మురళీ మనోహర్




**ఆసిఫాబాద్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి :** విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన బాధ్యతలను శనివారం ప్రకటించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ బద్దం పురుషోత్తం రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పి. మురళీ మనోహర్ ఈ నియామక ఉత్తర్వులను విడుదల చేశారు.

జిల్లా కన్వీనర్‌గా కెరమెరి మండలం బోరిలాల్‌గూడ గ్రామానికి చెందిన రాథోడ్ రమేష్, జిల్లా కో-కన్వీనర్‌గా కెరమెరి మండల కేంద్రానికి చెందిన పొత్తె రాజులు నియమితులయ్యారు.

**యువతకు సాధికారతే లక్ష్యం :** ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కన్వీనర్ రాథోడ్ రమేష్, కో-కన్వీనర్ పొత్తె రాజు మాట్లాడారు. విద్యార్థి నేస్తం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన చారిటబుల్ ట్రస్ట్ అని తెలిపారు. 'వికసిత్ భారత్ 2047' నిర్మాణంలో భాగస్వాములై యువతను సాధికారత వైపు నడిపించడమే ఈ సంస్థ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సంస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యా, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ వికాస కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామన్నారు.

త్వరలోనే హైదరాబాద్‌లో జరగబోయే జాతీయ స్థాయి సమావేశాలకు హాజరై భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ సీహెచ్. గణేష్ (రిటైర్డ్ ప్రిన్సిపల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్), జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పి. మురళీ మనోహర్‌లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చెరువులాంటి కుంట.. సిరుల పంట!

- కూలీకి నిత్య ఉపాధి.. రైతుకు శాశ్వత నీటి ఆధార వసతి
- రాజంపేటలో వర్షపు నీటి నిల్వకు శ్రీకారం..
- ఉత్సాహంగా 'ఫారం పాండ్' పనులు
- భూగర్భ జలాల పెంపే ధ్యేయం: సర్పంచ్ బూరస పోచయ్య



**ఆసిఫాబాద్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి :** గ్రామీణ ప్రాంతాల్లో పేద కూలీలకు చేతినిండా పని కల్పిస్తూనే, రైతాంగానికి ఉపయోగపడే శాశ్వత నీటి వనరుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని సర్పంచ్ బూరస పోచయ్య తెలిపారు. శనివారం రాజంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గొడవెల్లి మహాత్మా జ్యోతిబా పూలే బాలుర హాస్టల్ సమీపంలో గల రైతు మంతెన బాపు పొలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన 'ఫారం పాండ్' (వ్యవసాయ నీటి కుంట) నిర్మాణ పనులను ప్రజాప్రతినిధులు, అధికారులు వైభవంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షపు నీటిని పొదుపుగా నిల్వ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో పంటలకు నీటి కొరత తీరడమే కాకుండా, భూగర్భ జలాలు సమృద్ధిగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవైపు నిరుపేద కూలీల కుటుంబాలకు నిరంతర ఉపాధి లభిస్తూ, మరోవైపు వ్యవసాయ రంగం సుస్థిరంగా ఎదగడానికి ఈ నీటి కుంటలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల జిల్లా కన్వీనర్ గులాం జావిద్, వార్డు సభ్యులు జబరి కిషోర్, తిరుసూల నానయ్య, పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్, ప్రతినిధులు రమేష్, వీబీ రాం జి తో పాటు ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచిర్యాల సబ్ డివిజన్ రిప్రజెంటేటివ్‌గా ఎస్సై ఉదయ్ కిరణ్

సన్మానం చేసిన పోలీస్ సిబ్బంది




**జన్నారం, ఆగస్ట్ 29 (ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ యూనియన్ ఎన్నికల్లో భాగంగా జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ మంచిర్యాల సబ్ డివిజన్ రిప్రజెంటెటివ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే లక్షెటిపేట సర్కిల్ రిప్రజెంటేటివ్ గా హెడ్ కానిస్టేబుల్ జె. లింగన్న ఎన్నికయ్యారు. మంచిర్యాల సబ్ డివిజన్ రిప్రజెంటేటివ్ గా ఎన్నికైన ఎస్ఐ ఉదయ్ కిరణ్, లక్షెటిపేట సర్కిల్ రిప్రజెంటేటివ్ గా ఎన్నికైన జె.లింగన్న లను శనివారం రోజున పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం వారి సమస్యల పరిష్కారము మరియు హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతనంగా ఎన్నికైన ఎస్సై ఉదయ్ కిరణ్ మరియు లింగన్న లను పలువురు ప్రతినిధులు మండల వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఉమేష్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు గౌస్, దేవన్న, బి.తుకారాం, శ్రీనివాసరావు, దత్తు, కానిస్టేబుళ్లు వెంకటేష్, చంద్రమౌళి, సంతోష్, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29, (ప్రజాజ్యోతి) :** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను నిర్మల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాలతో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా హాకీ అసోసియేషన్ సహ ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల అధికారి బి. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతు భారత హాకీకి ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో మేజర్ ధ్యాన్‌చంద్ చేసిన కృషి, ఆయన ప్రతిభ, అంకితభావం చిరస్మరణీయమని అన్నారు. ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగం కావాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.

ప్రతిభావంతులైన క్రీడాకారులకు క్రీడా కోటా ద్వారా ప్రభుత్వంతో పాటు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను గుర్తించి క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రాథోడ్ లక్ష్మణ్, జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్, పీడీలు రమణారావు, రవీందర్‌గౌడ్, అన్నపూర్ణ, భూమన్న, సత్తయ్య, బుచ్చిరామారావు, సుధాకర్‌సింగ్, పోశెట్టి, వంశీ, కె. శ్రీనివాస్, పీఈటీలు సంజీవ్, గంగాధర్, ముకేష్, భీమేశ్, గిరి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో అసమ్మతి సెగ.. డీసీసీపై పీసీసీకి ఫిర్యాదు





### హైదరాబాద్‌కు భారీ కన్వాయ్‌తో తరలివెళ్లిన ఆడే గజేందర్

**నేరడిగొండ, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ ఏకపక్ష విధానాలు అవలంబిస్తున్నారంటూ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అసమ్మతి గళం వినిపించారు. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో 300 మందికి పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీ కన్వాయ్‌గా నేరడిగొండ నుంచి హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు తరలివెళ్లారు.

**ఏకపక్ష విధానాలపై ఆడే గజేందర్ ఫిర్యాదు :** గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ కలిసి నియోజకవర్గంలో పార్టీకి సంబంధించిన సమస్యలను వివరించారు. అనంతరం వినతిపత్రం అందజేసినట్లు తెలిసింది. పార్టీలో అందరినీ కలుపుకొని సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన సమయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, దీని వల్ల పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల్లో అసంతృప్తి నెలకొందని పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

**భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు :** బోథ్ నియోజకవర్గం నుంచి 300 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివెళ్లడం జిల్లా కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గానికి చెందిన ఇంతమంది నాయకులు ఒకే వేదికపై తమ అసమ్మతిని వ్యక్తం చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

తాజా పరిణామంతో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్‌లో మరోసారి గ్రూపు రాజకీయాల అంశం తెరపైకి వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలకు ఈ పరిణామం మరింత ఆజ్యం పోసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై పీసీసీ నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# సర్పంచ్ పదవికి రాజీనామా!?

- ప్రభుత్వ పనితీరుపై యువ సర్పంచ్ తీవ్ర అసంతృప్తి
- గ్రామ స్వరాజ్య లక్ష్యసాధనలో ప్రభుత్వం విఫలమైందా ?
- అధికారుల తీరుతో విసిగిపోయిన పాలకవర్గం..
- పవర్ లేని పాలన'పై ఆవేదన




**వాంకిడి ఆగస్టు 29 ప్రజా జ్యోతి :** గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా గ్రామ పంచాయతీలకు అధికారాలు నిధులు విధులు కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి ముఖ్యంగా వాంకిడి మండలంలోని ఓ యువ సర్పంచ్ ప్రభుత్వ పనితీరు అధికారుల వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవికి రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం మండలంలో చర్చనీయాంశంగా మారింది

గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సరైన అధికారాలు నిధులు అందుబాటులో లేకపోతే గ్రామ స్వరాజ్య లక్ష్యం ఎలా నెరవేరుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పాలకవర్గం ముందుకు వచ్చినా అధికారుల అనుమతులు నిధుల మంజూరు బిల్లుల చెల్లింపులు వంటి అంశాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు పాలకవర్గానికి తలనొప్పిగా మారుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

**అధికారుల పనితీరుపై అసంతృప్తి :** పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టాలంటే అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పాలకవర్గం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని సర్పంచ్ వర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది అధికారుల స్థాయిలో పనులు ముందుకు సాగకపోవడం వల్ల ప్రజల నుంచి ప్రశ్నలు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నట్లు సమాచారం

అదే సమయంలో పంచాయతీ నిధులు పనుల బిల్లులు పరిపాలనా వ్యవహారాల్లో పర్సంటేజీల'పై వస్తున్న ఆరోపణలు నిజమేనా ? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు.

**పవర్ లేని పాలకవర్గమేనా ? :** ప్రజలు ఓట్లతో ఎన్నుకున్న సర్పంచ్. పాలకవర్గానికి నిర్ణయాధికారం పరిమితమైతే గ్రామ స్వరాజ్యం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ఎన్నికైన పాలకవర్గం అధికార వ్యవస్థ ముందు నిస్సహాయంగా మారుతోందా ? అనే చర్చకు సర్పంచ్ రాజీనామా యోచన మరింత బలం చేకూరుస్తోంది.

ఈ సర్పంచ్ బాటలో మరెందరో ?

ఒక యువ సర్పంచ్ అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాజీనామాకు సిద్ధమవుతున్నారనే వార్తలు నిజమైతే ఇదే పరిస్థితి మరికొందరు సర్పంచులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత సర్పంచ్‌లపై ఉండగా వారికి అవసరమైన అధికారాలు, నిధులు పరిపాలనా సహకారం అందకపోతే స్థానిక పాలన వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే యువ సర్పంచ్ నిజంగానే రాజీనామా చేయనున్నారా ? అధికారుల తీరుపై నిరసనగా మాత్రమే నిర్ణయం తీసుకునే పరిస్థితి ఏర్పడిందా ? అన్నది ఇప్పుడు మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామ పంచాయతీలకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి సర్పంచ్‌లు స్వేచ్ఛగా ప్రజాపాలన సాగించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ వెలుగులు

- ఆసిఫాబాద్ సర్కిల్‌లోని 879 కేంద్రాలకు కనెక్షన్లు చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులే లక్ష్యం: ఎస్ఈ ఉత్తమ్ జాడే




**ఆసిఫాబాద్ ఆగష్టు 29 ప్రజా జ్యోతి :** చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే అంగన్‌వాడీ కేంద్రాలకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) ప్రత్యేక చర్యలు చేపడుతోంది. సర్కిల్ పరిధిలోని మొత్తం 879 అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) ఉత్తమ్ జాడే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**సౌకర్యవంతమైన వాతావరణం.. :**

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన ప్రీ-స్కూల్ విద్య, ఆటలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు సజావుగా సాగేందుకు ఈ ఉచిత విద్యుత్ ఎంతగానో దోహదపడుతుందని ఎస్ఈ పేర్కొన్నారు. విద్యుత్ కనెక్షన్లు పూర్తి కావడంతో లైట్లు, ఫ్యాన్లు, తాగునీటి మోటార్లు వినియోగంలోకి వచ్చాయని, దీనివల్ల పిల్లలకు ఉక్కపోత ఇబ్బందులు తప్పి హాయిగా చదువుకునే వాతావరణం ఏర్పడిందన్నారు.

**కార్యకర్తలకు సులభతరం..:**

అంగన్‌వాడీ కార్యకర్తలు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, పిల్లలకు వేడిగా పోషకాహారం తయారీ, తాగునీటి సరఫరా, పరిశుభ్రత నిర్వహణకు విద్యుత్ సౌకర్యం ఉపయోగపడుతుందని చెప్పారు. చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ సర్కిల్ పరిధిలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని విద్యుత్ వెలుగులతో నింపడాన్ని సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు ఎస్ఈ స్పష్టం చేశారు.

## స్వర్గీయ మాజీ మంత్రి కొట్నాక్ భీమ్ రావు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసి ముద్దు బిడ్డ ప్రజల మనిషి పలుమార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేసిన స్వర్గీయ మాజీ మంత్రి కోట్నాక్ భీమారావు వర్ధంతి ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖానాపూర్ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ కు నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లొ మంత్రి, దివంగత కొట్నాక్ భీమ్ రావు అనేక సేవలందించి అప్పటి కాలంలో ఉన్నత చదువులు చదివిన ఆదివాసుల్లో ఒకరని అన్నారు ఖానాపూర్ నియోజకవర్గంలో తన అభివృద్ధి మార్కు కనపడుతుందని ఆయన సేవలను ఆదర్శంగా తీసుకొని ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి బాధ్యతాయుతంగా చేసి శాశ్వత పనులు చేపడుతామని బొజ్జు పటేల్ అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు కొట్నాక్ సుధాకర్‌తో పాటు భీమరావు అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెన్సస్ హ్యాండ్ బుక్ సమాచారం ఆన్ లైన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29, (ప్రజాజ్యోతి) :** సెన్సస్ హ్యాండ్ బుక్ మ్యానువల్ సమాచారం మొత్తాన్ని ఆన్ లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం నిజామాబాదు నుంచి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలాలు, మున్సిపాలిటీల వారిగా ఇప్పటివరకు సేకరించిన నిర్దేశిత సమాచారం, ఇంకా సేకరించాల్సిన వివరాలు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. సేకరించిన సమాచారాన్ని మొత్తం నిర్దేశిత ప్రొఫార్మాలో ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. సేకరించే, ఆన్ లైన్ చేసే సమాచారం మొత్తం తప్పులు లేకుండా ఉండాలన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ఈ వీసీలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ గంగారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- సెప్టెంబర్ 10 వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన
- ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం
- టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి



**మంచిర్యాల, 29, ఆగస్టు (ప్రజాజ్యోతి):** టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఉద్యోగులు శనివారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా ఎన్‌ఈహెచ్‌ఎస్‌ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రూ.12 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు 17 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు సెప్టెంబర్ 10వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి కే. రమేష్‌తో పాటు ఉద్యోగులు రవికిషోర్, సతీష్, పద్మశ్రీ, అనూష, వినోద్, మల్లేష్, జనార్ధన్, జీనత్, షారుక్, మహేందర్, అరుణ, సుమంత్, రజిత, నరేష్, నరేందర్, రాజం, పోచం, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెరుగైన విద్య,మౌలిక సదుపాయాలు కల్పించాలి:అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల ఆగస్టు 29(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు.శని వారం ధరూర్ మండలం గుడ్డెం దొడ్డి గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న విద్య,వసతి,భోజనం,తాగునీరు,పరి





శుభ్రత తదితర సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,సిబ్బ ందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.
విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ఆరోగ్యం,భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యంగా,పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,వంటశాల, భోజనశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.తాగు నీరు,వసతి గృహాలు,మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌జేఆర్ హెర్బల్ క్లినిక్‌లో ఆకస్మిక తనిఖీ

### - నిబంధనల మేరకు ప్రైవేట్ వైద్య సంస్థలు నిర్వహించాలి : డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాసులు

మహబూబ్‌నగర్, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ): జడ్చర్ల బస్టాండ్ సమీపంలోని ఆర్‌జేఆర్ హెర్బల్ క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినిక్‌లో అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది వివరాలు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం నిబంధనలకు అనుగుణంగా ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు నిర్వహించాలని డీఎంహెచ్‌వో సూచించారు. వైద్య సేవల్లో



నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆదేశించారు. క్లినిక్‌లో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, ఇతర సిబ్బంది వివరాలతో పాటు నిర్వహిస్తున్న రికార్డులను అధికారులు పరిశీలించారు. వైద్య సంస్థల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిస రిగా పాటించాలని స్పష్టం చేశారు. తనిఖీలో ఎయిడ్స్, కుష్ఠ వ్యాధి నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ ఏ. రాజు, డాక్టర్ పులి విద్య, సుభాష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డు పేదల ఆత్మగౌరవం

### -ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 29 (ప్రజా జ్యోతి) రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదనీ,ఇది పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవా నికి ప్రతీక అని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు.శనివారం తాడూర్ మండల కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు నిత్యావస రాల ను పంపిణీ చేసేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే



అని ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని,రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందిస్తు న్నామని,నేడు ప్రతిపక్ష నాయకులు సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,ఆరోగ్యశ్రీ వంటి పథకాలపై విమర్శలు చేస్తున్నారని,గతంలో అధికారంలో ఉన్న నాయకులు ప్రజా సంక్షేమానికి ఏం చేశారో ఆలోచన చేసుకోవాలని అన్నారు.అర్హులైన వారికి పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంద మల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి వినోద్,ఎమ్మార్వో రామకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ రామచంద్రా రెడ్డి, మండల అధ్యక్షులు రమేష్,మార్కెట్ డైరెక్టర్ వెంకటయ్య పాల్గొన్నారు

# సాగునీటి విడుదలపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

- భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి
- అవార్డు పూర్తయిన రైతుల ఖాతాల్లో వెంటనే పరిహారం జమ చేయాలి

గద్వాల,ఆగస్టు 29(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో పురోగతిలో ఉన్న వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను ప్రాజెక్టుల వారీగా వివిధ మండలాల పరిధిలో ఇంకా సేకరించాల్సిన భూముల వివరాలను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నీటిపారుదల,రెవెన్యూ,భూసేకరణ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూసేకరణకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పనుల్లో సూచించారు.ఖరీఫ్ సీజన్ ముగిసే వరకు క్షేత్రస్థాయిలో రైతులకు అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రాజెక్టుల భూసేకరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలోని వివిధ ప్యాకేజీల్లో ఇంకా చేతికొచ్చే వరకు సాగునీరు అందించవచ్చని అభిప్రాయపడ్డారు. రైతులు నష్టపోకుండా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.గత కొన్నేళ్లుగా జిల్లాలో రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఖరీఫ్,రబీ సీజన్లను విజయవంతంగా నిర్వహించా మని ఎమ్మెల్యే తెలిపారు.ప్రస్తుతం వర్షాలు తక్కువగా కురుస్తున్నప్పటికీ జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న జలాశయాల నుంచి వరద నీరు





వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.అవార్డు పూర్తయిన రైతుల ఖాతాల్లో పరిహారం నగదును వెంటనే జమ చేయాలని సూచించారు.నెట్టెంపాడు,గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకర ణపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆయా జాప్యం లేకుండా చూడాలన్నారు.వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించినప్పటికీ జిల్లాలోని వివిధ రిజర్వాయర్ల పరిధిలో కొంతమంది రైతులు వరి సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.జూరాల కుడి కాలువ పరిధిలోని చివరి డిస్ట్రిబ్యూటరీల వరకు నీటి సరఫరాపై ఇరిగేషన్ అధికారులు స్పష్టమైన ప్రణాళికతో వ్యవహరించాలన్నారు.పంట చేతికి వచ్చే వరకు రైతులకు నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని చేపట్టాల్సిన భూసేకరణను వేగవంతం చేయాలని, గట్టు ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూసేకర ణను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారు లను కోరారు.జూరాల ప్రాజెక్టుకు కొద్దిరోజులుగా నిరంతరంగా ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా పలు రిజర్వా యర్లను నింపుకునే అవకాశం లభిస్తోందన్నారు.జూరాల కుడి కాలువతో పాటు వివిధ రిజర్వాయర్ల పరిధిలో కొందరు రైతులు వరి సాగు చేసినప్పటికీ సరైన నీటి ప్రణాళికతో పంటలు రావడం జిల్లాకు ప్రయోజనకరంగా ఉందన్నారు.ఆరుతడి పంటల ద్వారా రైతులు ప్రయోజనం పొందేలా జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే అవగాహన కల్పించిందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,ఇరిగేషన్ సీఈ రహీముద్దీన్, ఎస్ఈ కేశవరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,వివిధ మండలాల తహసీల్దార్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 'వెయ్యి రోజుల పాలన'పై బీఆర్ఎస్ సమరభేరి

### - 'బాకీ కార్డుల'తో 6 గ్యారెంటీలు.. 420 హామీలపై నిరసనలకు పిలుపు

భూత్పూర్, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ): కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు అన్నాసాగర్ గ్రామంలో దేవరకద్ర నియోజ కవర్గంలోని వివిధ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరిమితం కాకుండా స్థానిక ప్రజలతో మమేకమై, ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరుపై ప్రజల్లో చర్చ జరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని






చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఉద్యమానికి సిద్ధమవు తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న నిరసన కార్యక్ర మాలను దేవరకద్ర నియోజకవర్గంలో విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భూత్పూర్ మండలం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించేలా 'బాకీ కార్డుల'తో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కేవలం నిరసనలకే సూచించారు.
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటిని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని ఆల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.
వచ్చే వారం రోజుల పాటు నియోజకవ ర్గంలో బీఆర్ఎస్ ఉద్యమ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - వారం రోజుల నిరసనల్లో సమిష్టిగా పాల్గొనాలి : మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మహిళలు సహా అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా అన్యాయం చేసిందని విమర్శించారు. కల్యాణలక్ష్మి , రైతుబంధు, రైతుభరోసా, పెన్షన్ల పెంపు వంటి అంశాల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. ప్రజలకు పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే నిలిచిపోయిన ప్రాజెక్టుల పనులను పూర్తి చేసి సాగునీరు అందించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పార్టీ






వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించిన వారం రోజుల నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. రైతులు, యువత, ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్త లపై ఉందన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్ వారం రోజుల పోరాటానికి పిలుపు నిచ్చారని, ఈ కార్యక్రమాల అనంతరం కేటీఆర్ పాదయాత్ర, కేసీఆర్ బస్సు యాత్ర ఉంటాయని తెలిపారు. ఈ ఉద్యమాలను కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు రానున్న రోజుల్లో తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. వారం రోజుల పాటు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు.

## జడ్చర్ల అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

మహబూబ్‌నగర్, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ): జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారు లను ఆదేశించారు. పట్టణ ప్రజలకు మున్సిపల్ సేవలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జడ్చర్ల మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని వివిధ విభాగాల పనితీరు, ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్య నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న పౌర సేవలు, పన్నులు, ఇతర ఆదాయ వసూళ్లు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించ డంతో పాటు పెండింగ్‌లో ఉన్న పన్నులు, ఇతర ఆదాయ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా



లని స్పష్టం చేశారు. ప్రతి విభాగం తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు మెరుగుపరచాలి

### - సాధారణ కాన్పులు పెంచాలి.. డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాసులు ఆదేశం

మహబూబ్‌నగర్, ఆగస్టు 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ): మహమ్మదాబాద్, గండీడ్, హన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు శనివారం తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా వ్యాక్సిన్ల నిల్వలు, మందుల నిల్వలు, రోగ నిర్ధారణ పరీక్షల సేవలు, సిబ్బంది హాజరు వివరాలు, ఆసుపత్రుల పరిశుభ్రతను డీఎంహెచ్‌వో పరిశీలించారు. వైద్య సేవలకు అవసరమైన మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక దృష్టి



సారించాలని వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గర్భిణులకు అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందిస్తూ, సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించాలని డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, రోగులకు అందుతున్న సేవలను ఎప్పటికప్పుడు పర్యవే క్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, డాక్టర్ పులి విద్య, సుభాష్ చంద్రతో పాటు సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాగా ఫర్ రైజ్ ఆఫ్ ఇండియా' పాదయాత్రకు గద్వాలలో ఘన సంఘీభావం

గద్వాల ఆగస్టు 29(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఐక్య, సమ్మిళిత, ప్రగతిశీల భారతదేశ నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకుని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగుతున్న 'రాగా ఫర్ రైజ్ ఆఫ్ ఇండియా' జాతీయ పాదయాత్రకు గద్వాలలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య పాదయాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ప్రకాశం జిల్లాకు చెందిన న్యాయవాది,సామాజిక కార్యకర్త కాటూరి





వెంకటేశ్వరు,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలనే ఆకాంక్షతో, ఆయన దార్శనికతకు స్ఫూర్తి పొంది ఈ పాదయాత్రను చేపట్టారు.2026 జూన్ 19న కన్యాకుమారిలో ప్రారంభమైన ఈ యాత్ర,తమిళనాడు,కేరళ,కర్ణాటక రాష్ట్రాల మీదుగా ఇప్పటికే 1,400 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి గద్వాల నియోజకవర్గానికి చేరుకుంది.యాత్రలో భాగంగా ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, ఆకాంక్షలను తెలుసుకోవడంతో పాటు సమ్మిళిత అభివృద్ధి,ప్రజాస్వామ్య విలువలు,బలమైన భారతదేశ నిర్మాణం వంటి అంశాలపై ప్రజలతో నిర్వాహకులు సంభాషిస్తున్నారు.'ప్రజలతో మమేకం–సమ్మిళిత భారతదేశం కోసం పాదయాత్ర'అనే నినాదంతో ఈ యాత్ర కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల జాతరకు ముస్తాబైన 3వ వార్డు..

**భక్తులకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతుల ఏర్పాటు..**





**పరకాల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) :** శ్రావణమాసంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బోనాల జాతర మహోత్సవానికి పరకాల పట్టణంలోని 3వ వార్డులో గల పోచమ్మ తల్లి దేవాలయం ముస్తాబైంది. బోనాల సందర్భంగా పరకాల పట్టణం నుంచి సుమారు 30 వేల మంది భక్తులు దేవాలయాలను సందర్శించే అవకాశం ఉండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ పొరండ్ల మౌనిక--వేణు చొరవతో మున్సిపాలిటీ సిబ్బంది ఆధ్వర్యంలో దేవాలయం పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అలాగే భక్తుల సౌకర్యార్థం లైటింగ్, తాగునీటి వసతి కల్పించారు. 3వ వార్డులో శ్రీ రాజరాజేశ్వర శంభు లింగేశ్వర దేవాలయం, శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయం, పోచమ్మ తల్లి దేవాలయం, మైసమ్మ తల్లి దేవాలయం, పురాతన బొడ్రాయి వంటి ప్రముఖ ఆలయాలు ఉన్నాయని కౌన్సిలర్ తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ ఆలయాలను దర్శించుకుంటారని పేర్కొన్నారు. బోనాల జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవానికి విచ్చేస్తున్న పరకాల పట్టణ ప్రజలందరికీ 3వ వార్డు తరపున స్వాగతం, సుస్వాగతం అని కౌన్సిలర్ పొరండ్ల మౌనిక--వేణు పేర్కొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో 'ఫీజు బకాయి బీజేపీ లడాయి' పేరుతో నిరసన దీక్ష..

**- కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం..**

**- బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి..**







**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో 'ఫీజు బకాయి--బీజేపీ లడాయి' పేరుతో నిరసన దీక్ష చేపట్టారు. బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ దీక్షను బీజేపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ కాండిడేట్, మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రావు పద్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఉద్దేశించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. దాదాపు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడం తో కొన్ని కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, దీంతో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల బకాయిలతో తమకు సంబంధం లేదని చెప్పడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని రావు పద్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ వెలుగులు

**- ఉచిత విద్యుత్ కనెక్షన్లతో ఎన్పీడిసిఎల్ సేవలు**

**- చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం**

**- ములుగు ఎస్ఈ బి.బిక్ష పతి వెల్లడి**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ(ఎన్పీడిసిఎల్) ప్రత్యేకచర్యలు చేపడుతోందని ములుగు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి తెలిపారు. సర్కిల్ పరిధిలోని మొత్తం 630 అంగన్వాడీ కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతోపాటు,ప్రీ - స్కూల్ కార్యకలాపాలు, ఆటలు, అభ్యసన కార్యక్రమాలు,పోషకాహార పంపిణీ,ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో దోహదపడుతుందని ఎస్ఈ తెలిపారు.

విద్యుత్ కనెక్షన్లు అందుబాటులోకి రావడంతో అంగన్వాడీకేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలు సక్రమంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. దీంతో చిన్నారులు వేడి, ఉక్కపోత వంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యా, అభ్యసన కార్యక్రమాల్లో పాల్గొనగలుగుతున్నారని తెలిపారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నారులకు పోషకాహారం తయారీ,త్రాగు నీటి సదుపాయం, పరిశుభ్రత, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలను సమర్థవం తంగా నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతకు అనుగుణంగా ములుగు సర్కిల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడాన్ని సామాజిక బాధ్యతగా భావిస్తోందని ఎస్ఈ తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం విద్యుత్ వెలుగులతో కళకళలాడేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

# భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ 121వ జయంతి

**• జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ • యువత క్రీడా స్ఫూర్తితో దేశానికి కీర్తి తీసుకురావాలి**

**• జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** యువత క్రీడా స్ఫూర్తితో దేశానికి కీర్తి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ 121వ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరై, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ భారత క్రీడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుడని అన్నారు. బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన క్రమశిక్షణ, అంకితభావం, కఠోర శ్రమతో ప్రపంచ హాకీ చరిత్రలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ జీవిత ప్రయాణం యువతకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. మేజర్ ధ్యాన్ చంద్ నాయకత్వంలో భారత హాకీ జట్టు 1928 లో ఆమ్‌స్టర్ డామ్, 1932 లో లాస్ ఏంజెల్స్, 1936లో బెర్లిన్ ఒలింపిక్స్‌లలో వరుసగా మూడు స్వర్ణ పతకాలు సాధించి, ప్రపంచ వేదికపై భారత జెండాను రెపరెపలాడించిందని కలెక్టర్ గుర్తు చేశారు. అసాధారణ నైపుణ్యం, బంతిపై అద్భుత నియంత్రణ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆయనను "విజార్డ్ ఆఫ్ హాకీ"గా గౌరవించారని తెలిపారు. క్రీడలు కేవలం పతకాల కోసమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వ లక్షణాల పెంపొందింపుకు, క్రమశిక్షణకు, జట్టు భావనకు పునాది వేస్తాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, అకడమిక్స్‌తో పాటు క్రీడల్లో రాణించడం ద్వారానే సమగ్ర వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని సూచించారు. పట్టుదల, ఆత్మవిశ్వాసం, నిరంతర శ్రమ ఉంటే ఏ రంగంలోనైనా అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని మేజర్ ధ్యాన్ చంద్ జీవితం మనకు నేర్పుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో కనీసం ఒక క్రీడ, శారీరక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇది ఎంతో అవసరమన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చు కొని ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అవలంబిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోం, అధికారులు, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. తదనంతరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని అథ్లెటిక్స్ విభాగంలో 100, 400, 800 మీటర్ల పరుగులు, లాంగ్ జంప్, షాట్‌పుట్ పోటీలతో పాటు బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించగా, ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పతకాలు, జ్ఞాపికలను ప్రదానం చేసి, అభినందించారు. అదే విధంగా క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు గాను వారు క్రీడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహారావు, అధికారులు, యువజనులు, క్రీడాకారులు, కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం

**- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి - క్రీడలు కార్యకర్తలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి**

**- వెన్నం శ్రీనివాస్ మండల విద్యాశాఖ అధికారి**






**రాయపర్తి ఆగస్టు 29 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ క్రీడ దినోత్సవం మరియు తెలుగు భాషా దినోత్సవ సందర్భమును పురస్కరించుకొని స్థానిక జడ్పిహెచ్ఎస్ రాయపర్తి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యా శాఖాధికారి వెన్నం శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు,క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు,క్రమశిక్షణసమయపాలన, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయిననీ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ సేవలను స్మరించుకొని, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. తెలుగు భాష దినోత్సవ సందర్భంగా తెలుగు భాష గొప్పతనం,తెలుగు సాహిత్య వైభవం, మాతృభాష పరిరక్షణ,ఆవశ్యకతను వివరించారు. తెలుగు భాషను ప్రేమించి,చదివి,మాట్లాడి,భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ క్రీడలు,భాషా సంస్కృతి,విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులకు క్రీడలు మరియు తెలుగు భాషకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను కొమ్ము శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్ మరియు పెద్దగోని సురేందర్ తెలుగుభాష ఉపాధ్యాయులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శర్మ, ప్రవీణ్ రెడ్డి, రాధా మేడం,నరసింహులు, దేవేందర్, ఏబీవీ చార్యులు, విక్రమ్, శోభ, వీరస్వామి, తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధమైన బోధనతో ఉత్తమ ఫలితాలు సాధించాలి





**• జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు**

**• విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలి**

**• విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**• ములుగు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ప్రణాళికాబద్ధమైన బోధనతో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు. ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,జూనియర్ కళాశాలను శనివారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళా శాలలోని నిఘా కెమెరాల పనితీరు,విద్యార్థినులు, ఉపాధ్యాయులు,సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు,సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం తరగతి గదులను సందర్శించి బోధన తీరును పరిశీలించారు. జూనియర్ కళాశాల విద్యార్థినులకు నిర్వహిస్తున్న యూనిట్ పరీక్షల తీరును పరిశీలించి, పరీక్షల నిర్వహణపై సంబంధిత ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన, పౌష్టికమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఆహార పట్టిక ప్రకారం అందించాల్సిన భోజన పదార్థాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనం తయారీలో నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. విద్యార్థినులకు అవసరమైన అన్నిసౌకర్యాలు కల్పించాలని, విద్యాభ్యాసం,ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సిబ్బంది, ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వాతి,రికార్డు అసిస్టెంట్ రాజు,సంబంధిత అధికారులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# వీర నారాయణపూర్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

**- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం.. - మంత్రి పొన్నం ప్రభాకర్..**







**హనుమకొండ/ఎల్కతుర్తి ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని వీర నారాయణపూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న 'పల్లె పల్లెకు పొన్నం అన్న-పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా వీర నారాయణపూర్‌లో మంత్రి పర్యటించారు. గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై అధికారు లతో సమీక్ష నిర్వహించిన మంత్రి.. ప్రజల నుంచి వ్యక్తిగత, సామాజిక, మౌలిక వసతులకు సంబంధించిన వినతులను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామం లో 97 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, 180 మంది పెన్షన్‌దారులకు రూ.1.40 కోట్లు, 360 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.1.83 కోట్లు, 173 మంది రైతులకు రూ.1. 37 కోట్లు అందించినట్లు మంత్రి తెలిపారు. సన్న వడ్ల బోనస్ కింద 142 మంది రైతులకు రూ.37.76 లక్షలు, 229 కుటుంబాలకు మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ కింద రూ.5.45 లక్షలు అందించామని చెప్పారు. 69 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో పాటు 382 రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో రూ.60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. గ్రామ పంచాయతీ భవనం పూర్తి చేయడం, మంచినీటి బావి, చెక్‌డ్యాంలు, డంపింగ్ యార్డు, అంతర్గత రోడ్లు, విద్యుత్ స్తంభాలు తదితర పనులను మంజూరు చేయాలని కోరారు.

**వీర నారాయణపూర్ - దండేపల్లి బ్రిడ్జి రోడ్డు మంజూరు :** వీర నారాయణపూర్ నుంచి దండేపల్లి వరకు బ్రిడ్జి రోడ్డు ఇప్పటికే మంజూరైందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్రామంలో అవసరమైన సీసీ రోడ్లు, పంచాయతీ భవనానికి అదనపు నిధులు, మంచినీటి బావి తదితర పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామంలోని మహిళా సంఘాలకు 300 స్టీల్ బ్యాంక్ కిట్లు అందించినట్లు తెలిపారు. కొత్త పెన్షన్ల కోసం అర్హులు ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకాలు వేయించాలని, అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాం తాల్లో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. యువత మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. హుస్నాబాద్ మినీ స్టేడియంలో కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ గురవయ్య, జిల్లా, మండల స్థాయి అధికారులు, సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు



**రాయపర్తి ఆగస్టు 29 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో బానోత్ మంగ్త్య,తిరియారపు వెంకన్న అనారోగ్యంతో ఉండగా మరియు దికొండ సుధాకర్ తండ్రి ప్రథమ వర్ధంతి విషయం తెలిసి వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఇంటివద్ద పరామర్శించి, ఒక్కోరికి ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారికీ అందించిన రాయపర్తి మండల నాయకులు లేతకుల రంగారెడ్డి, సంకినేని ఎల్లస్వామి స్థానిక నాయకులు అయిన వెన్నప్ప క్రిష్ణమూర్తి అయ్యగారు, మాజీ సర్పంచ్ బానోత్ హనుమా, నరమూరెడ్డి, ఉపేందర్ రెడ్డి, పాము మనోహర్, దళిత రత్న పోలేపక బిక్షపతి, బుర్ర రామ్మూర్తి, పెద్దొజు నరేష్ చారి, పాము క్రిష్ణ, దికొండ దేవేందర్, కందుకూరి రమేష్, తిరియారపు శివ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి ఆగస్టు 29 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డులను గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈరోజు గ్రామంలోని అందుబాటులో రేషన్ కార్డు గార్లకు స్మార్ట్ రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందన్నారు మిగతావారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి పథకాన్ని చూపించి పథకాన్ని తీసుకొని వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, జి.పి కార్యదర్శి యాకుబ్ నాయక్, వార్డు సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎమ్ పి ఎల్-1 క్రికెట్ రన్నరప్‌గా మంగపేట మల్లూరు హేమాచల హైడ్రస్ జట్టు




**మంగపేట, ఆగస్టు 29, ప్రజాజ్యోతి :** ములుగు జిల్లా కేంద్రంలోని జాకారం పోలీస్ గ్రౌండ్‌లో ఐపీఎల్ తరహాలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఎమ్ పి ఎల్-1 యాక్షన్ క్రికెట్ టోర్నమెంట్‌లో మంగపేట మండలానికి చెందిన 'మంగపేట మల్లూరు హేమాచల హైడ్రస్' ఫ్రాంచైజ్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. మొత్తం 8 ఫ్రాంచైజీలు, 200 మందికి పైగా జిల్లా స్థాయి ఆటగాళ్లు హోరాహోరీగా పాల్గొన్న ఈ పోటీల్లో హేమచల హైడ్రస్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. విజేతల బహుమతి ప్రదానోత్సవంలో ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంజా సూర్య పాల్గొని, రన్నరప్ జట్టుకు మెమోంటోతో పాటు 50,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ ఖాలీద్ హుస్సేన్ మాట్లాడుతూ... మంగపేట మండలంలోని గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, తమ జట్టు టోర్నీలో పాల్గొనేందుకు అన్ని విధాలా సహకరించిన మంగపేట ఎస్సై టీవీఆర్ సూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో జట్టు సభ్యులు పల్లపు రమేష్, చల్లా రాంకీ, నరేందర్, రియాజ్, బడిషా ఆదినారాయణ, అనిల్, సద్దాం, ప్రకాష్, కిషోర్, రసూల్, కైఫ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగరిగారి వసంత రాణికి టీపీసీసీ ఎస్సీ సెల్ నేతల నివాళి..



**పరకాల ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ కో-ఆర్డినేటర్ నాగరిగారి ప్రీతమ్ తల్లి నాగరిగారి వసంత రాణి అకాల మరణం పట్ల టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం హైదరాబాద్‌లోని చెంగిచెర్లలో గల వారి స్వగృహానికి చేరుకున్న నాయకులు వసంత రాణి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఆరెపల్లి రాజేందర్, వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను, రాసమల్ల జగన్, అందే గంగాజమున, ప్రధాన కార్యదర్శి దళిత రత్న దబ్బేట రమేష్, కార్యదర్శి నత్తి కొర్నేలు, మేడ్చల్ జిల్లా చైర్మన్ కావలి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అకారణంగా ఓట్లను తొలగించే కుట్రను మానుకోవాలి

భువనగిరి,ఆగస్ట్ 29 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణ ,27వ వార్డు మున్సిపాలిటీ పరిధిలోని 85వ బూత్ లో ఎస్.ఐ. ఆర్.పేరుతో ఓటర్ల, జాబితాలోసుమారుగా 421, ఓటర్ల పేర్లు తప్పుగా నమోదైనవి అని బి ఎల్ ఓ నోటీసులు ఇచ్చినారు.అట్టి నోటీసులో ఉన్న పేర్లను పునఃపరిశీలన చేసిఓటర్ల పేర్లు చేసి యధావిధిగా ఓటరు లిస్ట్ లో చేర్చాలని బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి పట్టణ నాయకులు ఎండీ నాజిమ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయం ముందు




ధర్నా నిర్వహించడం జరిగింది. ఇట్టి ధర్నా కార్యక్రమం లో బి ఆర్ ఎస్,పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ అకారణంగా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని,27వ వార్డులో మొత్తం ఓటర్లు 1076 ఉన్నాయని అందులో ప్రస్తుతం ఎస్.ఐ.ఆర్.పేరిట ఓటర్ల జాబితాలో, సుమారుగా 421, మంది ఓటర్ల పేర్లు,వారి కుటుంబ సభ్యుల పేర్లు తప్పుగా నమోదు అయ్యాయని అక్కడి అంగన్వాడీ టీచర్ బి ఎల్ ఓ నోటీసులు ఇచ్చినారని,ఓటర్లు నోటీసులకు భయపడి భయందోళనకు గురైవు చున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఇట్టి ఓటర్ల పేర్లను పునఃపరిశీలన చేసేందుకు తహసీల్దార్ సిబ్బందిని పంపించి 27వ వార్డు లో సర్ పేరుతో నోటీసులు అందజేసిన ఓటర్లను బేషరతు గా తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలని డిమాండ్ చేసారు.ఒక్క ఓటు కూడ మిస్ అయిన బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఇట్టి నిరసన కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ లు ఖాజా అజీమొద్దీన్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ నాజిమా సలావొద్దీన్ మైనారిటీ నాయకులు ఎండీ కాజమ్, సుజావొద్దీన్ అజీజ్,రవుఫ్ కబీర్ ఫహీం, కమాల్,ఇమ్రాన్ అఖిల్ జీశాన్,ముస్తఫా సోహెల్ ఆశీర్ ముబషీర్ తదితరులు పాల్గొన్నారు.

## రామావత్ దుల్లి కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ, ఆగస్టు 29, ( ప్రజా జ్యోతి ) :
నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం బొల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రామావత్ దుల్లి ఇటీవల అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య నాయకుడు వడ్త్య రమేష్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.బాధిత



కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, తన వంతు సహాయంగా వడ్త్య రమేష్ రూ. 10,000 పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. బిఆర్ఎస్ బొల్లారం గ్రామ నాయకుడు నేనావత్ నరసింహ నాయక్ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు లోక్య నాయక్, పార్టీ నాయకులు మాత్రు నాయక్, నేనావత్ జాందార్ నాయక్, రక్య నాయక్, తిరుపతి నాయక్, నరసింహ, నరేందర్, పాండు, రాజేందర్, రాజేష్ తదితరులు పాల్గొని మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## చింతచెట్టు తండా శివారులో గుర్తుతెలియని మృతదేహం

కొండమల్లేపల్లి, ఆగస్టు 29,(ప్రజాజ్యోతి):
మండల పరిధిలోని చింతచెట్టు తండా గ్రామ శివారులో శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. కొండమల్లేపల్లి–దేవరకొండ ప్రధాన రహదారి పక్కన క్రషర్ మిల్లు సమీపంలోని చెట్ల పొదల్లో మృతదేహం ఉన్నట్లు మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమాచారం అందింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా



స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతుడి వయస్సు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు.మృతుడి కాళ్లకు నలుపు రంగు చెప్పులు, ఒంటిపై డబ్బాల గీతల చొక్కా ఉన్నట్లు గుర్తించారు. మృతదేహం పక్కన ఉన్న కవర్‌లో దుప్పటి కూడా లభ్యమైంది.మృతుడు సుమారు ఐదు నుంచి ఆరు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. చింతచెట్టు తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ తెలిపారు. ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలి గుర్తుతెలియని మృతుడి వివరాలు తెలిసిన వారు కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ – 8712670226, సీఐ కొండమల్లేపల్లి – 8712670157 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## సర్ నోటీసుల జారీతో ఓటర్ల జాబితా పై పరిశీలన

నాంపల్లి, ఆగస్టు, 29(ప్రజా జ్యోతి ):
ఓటర్ల జాబితాలో అనుమానాస్పదంగా ఉన్న పేర్లపై అధికారులు దృష్టి సారించారు. ఈ మేరకు శనివారం నాంపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ గ్రామ సభలో పోలింగ్ స్టేషన్ 324 బి ఎల్ ఓ ఎదుళ్ల సునీత పరిధిలో ఏనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసిన సంబంధిత వివరాలను నాంపల్లి తహసీల్దార్ అంబటి ఆంజనేయులు పరిశీలించారు. ఓటర్ల జాబితాలో తప్పులు, ఒకే వ్యక్తికి



సంబంధించిన పునరావృత నమోదులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఓటు వివరాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఎందరినో తీర్చిదిద్దిన విజ్ఞాన గని... బహుముఖ ప్రజ్ఞాశాలి

### సివిల్స్, గ్రూప్స్ విద్యార్థులకు మార్గదర్శకుడు డాక్టర్ గుర్రం ప్రభాకర్ రెడ్డి సార్

మిర్యాలగూడ, ఆగస్టు 29,( ప్రజాజ్యోతి ):
తరగతి గదుల్లోనే సమాజ నిర్మాణం జరుగుతుం దని నమ్మిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఎందరినో తీర్చిదిద్దిన విజ్ఞాన గని ఆయన.. ఎందరో ఐఏఎస్, ఐపీఎస్ లకు ఆయన బోధనలు మార్గదర్శకాలు... ఆయన పౌరశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ గుర్రం ప్రభాకర్ రెడ్డి. ఈ పేరు మిర్యాలగూడ ప్రాంతంలో పరిచయం అక్కర్లేనిది. నాగార్జున కళాశాలలో చదివిన హెచ్ఈసీ, సీఈసీ మాత్రమే కాదు బైపీసీ, ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు సుపరిచితం. ఇక హైదరాబాద్ లోని ఐఏఎస్ స్టడీ సర్కిళ్లలో పాలిటీ అధ్యాపకులుగా వారు ప్రసిద్ధి. పౌరశాస్త్ర అధ్యాపకుడి నుండి పాలిటీ బోధన వరకు వారి ప్రస్థానం అనన్య సామాన్యం. ఒక పౌర శాస్త్ర అధ్యాపకుడు రెండు తెలుగు రాష్ట్రాలలో వేల మంది విద్యార్థుల శిష్యగణాన్ని సంపాదించుకోవడం వెనక వారి దశాబ్దాల కృషి దాగి ఉంది. తరగతి గదుల్లోనే సమాజ నిర్మాణం అని నమ్మి చేసిన వారి బోధన దాగి ఉంది.
నాగార్జున కళాశాల మరియు ప్రభుత్వ కళాశాలలో పౌరశాస్త్ర అధ్యాపకులుగా, ఆర్సీ రెడ్డి స్టడీ సర్కిల్‌లో పాలిటీ అధ్యాపకులుగా సాగిన ఆయన ప్రయాణం అనితర సాధ్యం. సివిల్స్



మరియు గ్రూప్స్ కు ప్రిపేరయ్యే విద్యార్థులు ఆయనను "లెజెండరీ ఫాకల్టీ ఇన్ పాలిటి ", "కింగ్ ఆఫ్ పాలిటి ", "పాలిటి డాన్ " అని గౌరవంగాపిలుచుకుంటారు అంటే వారి బోధన తీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఫ్యాకల్టీగా ఆయన పేరు విస్తృతంగా ప్రసిద్ధి చెందింది. గ్రూప్–1, గ్రూప్–2 మెయిన్స్ కోసం పాలిటీ గైడెన్స్ క్లాసులు, స్ట్రాటజీ సెషన్లు ఇచ్చారు. ఆయన క్లాసులు కేవలం సిలబస్ పూర్తి చేయడం కాదు, కాన్సెప్ట్ ఓరియెంటెడ్ విధానం, ప్రశ్నల విశ్లేషణ, రిజర్వేషన్లు వంటి అంశాలను చారిత్రక నేపథ్యంతో అనుసంధానించి వివరించడం వారి ప్రత్యేకత.ఆయన రచనలు కూడా పోటీ పరీక్షా ర్థులకు మార్గదర్శకంగా నిలిచాయి. ఎంసీ రెడ్డి పబ్లికేషన్స్ ద్వారా వచ్చిన ఇండియన్ పాలిటి / ఇండియన్ పొలిటికల్ సిస్టమ్ (తెలుగు మీడియం) పుస్తకాలు ఏపీపీఎస్సీ, టీఎస్పీఎస్సీ సిలబస్‌కు అనుగుణంగా అనేక ఎడిషన్లు వచ్చాయి. ఇవి యుపీఎస్సీ, గ్రూప్ పరీక్షలకుఉపయోగపడే సమగ్ర మెటీరియల్‌గా విద్యార్థులుగుర్తించారు. క్లాస్ నోట్స్ కూడా ఆర్సీ రెడ్డి స్టడీ సర్కిల్ ద్వారా విస్తృతంగాచేరువయ్యాయి.ప్రభుత్వ కళాశాల లో పౌరశాస్త్ర అధ్యాపకులుగా, కోచింగ్ సంస్థలో పాలిటీ ఫ్యాకల్టీగా ఆయన పాత్ర ఒకే విధంగా ఉంది. పాఠ్యపుస్తకాల్లోని పాఠాలు మాత్రమే కాకుండా, సమాజం స్థితిగతులు, పోకడలు, రాజ్యాంగ విలువలను విద్యార్థుల మనసుల్లో నాటారు. ఆయన బోధనలో జ్ఞానం, అవగాహన, అప్లికేషన్, స్కిల్ అనే అంశాలపై దృష్టి సారించారు. విద్యార్థులు తమ కామెంట్లలో "మీ క్లాసులు విన్నాక పాలిటీ మీద భయం పోయింది", "మీ బుక్ చాలా హెల్ప్ అయింది" అని చెప్పుకుంటూ ఉంటారు.దశాబ్దాలుగా విద్యార్థుల నమ్మకాన్ని చూరగొన్న డాక్టర్ గుర్రం ప్రభాకర్ రెడ్డి గారు ఈ నెల 31న పదవీ విరమణచేయనున్నారు. పదవీ విరమణ అనేది ఒక అధ్యాయానికి ముగింపు మాత్రమే. వారి బోధన, పుస్తకాలు, మార్గదర్శకత్వం వేలాది ఉద్యోగార్థులు, అధికారులు, సమాజ సేవకుల రూపంలో కొనసాగుతాయి. ఆయన సేవలకు కృతజ్ఞతలు. వారి శేషజీవితం ఆరోగ్యం, శాంతి, సంతోషంతో నిండిన కొత్త అధ్యాయం ప్రారంభించాలని ఆయన సహాధ్యాయులు, వేలాదిగా ఉన్న శిష్యులు కోరుకుంటున్నారు.

## వివాదరహిత భూములన్నింటికీ పట్టాలు

- రానున్న ఏడాదిలో ప్రతి అంగుళం భూమి సర్వే
- బిఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పని రెండున్నర ఏళ్లలో ఎమ్మెల్యే సామేలు సాధించారు
- పొర్లుదండాలు పెట్టిన బిఆర్ఎస్ అధికారంలోకి రాదు: రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- సీలింగ్ భూములకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు పొంగిలేటి,కోమటిరెడ్డి

నూతనకల్ (తుంగతుర్తి), ఆగస్టు 29,(ప్రజా జ్యోతి):
రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత భూములన్నింటినీ రానున్న సంవత్సర కాలంలో ప్రతి అంగుళం సర్వే




చేసి, నిజమైన భూ ఆసాములకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ఆయన పేర్కొన్నారు.శనివారం నూతనకల్ మండల కేంద్రంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు సంబంధించిన 15 గ్రామాల్లోని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 1,061 మంది రైతులకు 1,044 ఎకరాల భూమికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సామెల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తాతల కాలం నుంచి కొనసాగుతున్న భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని చెప్పారు.

### ప్రతి అంగుళం భూమిపై సర్వే

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రతి అంగుళం భూమిని అధికారులు సర్వే చేసి, అసలైన హక్కుదారులకు హక్కు పత్రాలు అందజేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో తొలి విడతగా 70 గ్రామాలను ఎంపిక చేసి సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు.రెవెన్యూ, దేవాదాయ, అసైన్డ్ భూములు కబ్జాలకు గురవుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వాటిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే రానున్న ఏడాది కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అంగుళం భూమిని సర్వే చేసి, వివాదరహిత భూములన్నింటికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని పునరుద్ఘాటించారు. పంచాయతీ పరిధిలో లేని భూములకు, భూములు కలిగి ఉన్న అర్హులైన ఆసాములందరికీ పట్టాలు అందిస్తామని తెలిపారు.

### అప్పుల భారం ఉన్నా సంక్షేమం ఆపం

గత ప్రభుత్వం తమపై రూ.8.21 లక్షల కోట్ల అప్పు భారం మోపినప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆగకూడదన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని పొంగులేటి తెలిపారు. రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టాలు ఇవ్వకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.గత రెండున్నరేళ్లలో మహిళలకు రూ.63 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని, రానున్న రెండున్నరేళ్లలోనూ అదే స్థాయిలో రుణాలు అందిస్తామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

### ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ లో కోట్ల రూపాయల విలువైన భూముల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి తొలి విడతలో 3,500, రెండో విడతలో 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మూడో, నాలుగో విడతల్లోనూ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని స్పష్టం చేశారు.

### భూమి హక్కు ఉంటే రైతుకు ధైర్యం

రూ.100 కోట్ల రోడ్లకు మంజూరు.. మరో రూ.200 కోట్ల ప్రతిపాదనలు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పట్టాల పంపిణీ తో పరిష్కారం లభిస్తుందని అన్నారు. భూమిపై హక్కు ఉంటే రైతుకు ధైర్యం ఉంటుందని, రైతు బంధు, రైతు



భరోసా, రైతు బీమా తదితర ప్రయోజనాలు పొందేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షలు అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.36 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, తుంగతుర్తి నియోజకవర్గానికి ఇప్పటికే రూ.100 కోట్ల విలువైన రోడ్లకు మంజూరు ఇచ్చామని, మరో రూ.200 కోట్ల ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు. సూర్యాపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు.సన్న బియ్యం, రైతు భరోసా, రైతు బంధు వంటి పథకాలను అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపబోమని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని గుడిసెలు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాపాలన:ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజాపాలన అని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని రైతుల భూ సమస్యలు పట్టాల పంపిణీతో పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత బస్సు వంటి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### 60 ఏళ్ల సమస్యకు పరిష్కారం

నా జన్మ ధన్యమైంది ఎమ్మెల్యే సామెల్ భూమి రైతు ఆత్మగౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే సామెల్ అన్నారు. ఈ ప్రాంత రైతులు దశాబ్దాలుగా పొలాలను సాగు చేసుకుంటున్నప్పటికీ హక్కు పత్రాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 60 సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ సమస్యకు పరిష్కారం చూపి పట్టాలు అందిస్తున్నందుకు నా జన్మ ధన్యమైందని,ముఖ్య మంత్రి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.పట్టాల పంపిణీ తో రైతులు తమ భూములకు చట్టబద్ధమైన హక్కుదారులుగా మారారని అన్నారు. భూమి రైతుకు ఆత్మగౌరవమని, భూమిపై హక్కు లేకుంటే గుర్తింపు కూడా ఉండదని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత సాధించిందని అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనూ హక్కు పత్రాలు అందించినట్లు తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లను మంజూరు చేయడంతో పాటు అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లను ఎమ్మెల్యే సామెల్ కోరారు. 3 వేల ఎకరాలకు పైగా సర్వే,రైతుల పొలాల వద్దే పరిశీలన: కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ... సీలింగ్ చట్టం వచ్చిన తర్వాత కూడా వివిధ కారణాలతో పట్టాలు రాక రైతులు రైతు బంధు, రైతు బీమా, రైతు భరోసా, రుణాలు, విత్తనాలు తదితర ప్రయోజనాలను పొందలేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు.ఈ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇందులో భాగంగా నూతనకల్, మద్దిరాల మండలాల్లోని 15 గ్రామాల్లో 3,000 ఎకరాలకు పైగా భూములను సర్వే చేసి, క్షేత్రస్థాయిలో రైతుల పొలాల వద్దకు వెళ్లి పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు నోటీసులు ఇచ్చిన అనంతరం ముసాయిదా అర్హుల జాబితాను ప్రకటించి, సాగు చేసుకుంటున్న అర్హులైన రైతులకు పట్టాలు అందిస్తున్నామని చెప్పారు.ఈ రెండు మండలాల్లో 1,061 మంది రైతులకు 1,044 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. భూ భారతి కింద పట్టాదారు పాసు పుస్తకాలతో పాటు ఖాతాలు లేని వారికి కొత్త ఖాతాలు కూడా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వే సెటిల్‌మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ హరిసింగ్, ఆర్డీవోలు, తహసీల్దారులు, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగల్ విండో చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లిలో నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం తొలి కార్డును లబ్ధిదారునికి అందజేసిన సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

గుడి పల్లి, ఆగస్టు 29, ( ప్రజా జ్యోతి ) :
తెలంగాణ ప్రభుత్వ నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గుడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గుడిపల్లి గ్రామ రేషన్ డీలర్ పడాల సాయికుమార్ మొదటి కార్డు గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా గోలి చిన్న రాములుకు ఇవ్వడం జరిగింది గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2026న రాష్ట్ర వ్యాప్తంగా కొత్త డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఈవిడత లో మొత్తం 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు 1.06 కోట్ల కార్డులు ఏటీఎం సైజులో యువర్ కోడ్ తో కూడిన ఆధ్యాత్మిక స్మార్ట్ కార్డులను అందజేస్తున్నారు అందులో భాగంగా మా గుడిపల్లి రేషన్ షాప్ కి సంబంధించి 976 కార్డులను గుడిపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ డీలర్ సాయికుమార్ చేతులకు అందించడం జరిగింది. అధిక భద్రతా ఫీచర్లు నకిలీలను అరికట్టడానికి ఈ కార్డులలో హోలోగ్రామ్, ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, వాటర్‌మార్క్, యూవీ లోగోతో పాటు మొత్తం 9 రకాల ఆధునిక భద్రతా ఫీచర్లు పొందుపరిచారు.
క్యూఆర్ కోడ్ విధానం కార్డుపై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కుటుంబానికి సంబంధించిన పూర్తి రేషన్ వివరాలు క్షణాల్లో లభిస్తాయి.ఉచిత పంపిణీ ఈ స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది, లబ్ధిదారుల నుండి ఎలాంటి రుసుము వసూలు చేయరు.



అర్హులైన పేద కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున వంద శాతం ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం పేదల పట్ల దూర దృష్టితో ఆలోచనల భాగంగా ఈ స్మార్ట్ కార్డులు అందించడం జరుగుతుందని సర్పంచ్ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అర్వపల్లి శ్రీను వార్డు సభ్యులు కత్తుల రమేష్ బోడ నాగరాజు ఎర్ర వంశీకృష్ణ గణపురం రాధిక యాదగిరి వొటెపు శ్రీను మాజీ ఉమ్మడి మండల వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి మాజీ సర్పంచ్ మోపురి ఆంజనేయులు గణపురం సైదులు పోలే వెంకట్ మర్రి కృష్ణయ్య గణపురం యాదయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ సవాళ్లకు "ఏఐ సాంకేతిక కవచం"

### విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ప్రత్యేక అవగాహన సదస్సులు

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):
ప్రస్తుత పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడంలో, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని ఆశ్రిత బయో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ సుశాంత్ గాదే అన్నారు.




మండలంలోని దేశ్‌ముఖ ిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో శనివారం "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ మానిటరింగ్ అండ్ వేస్ట్ మేనేజ్‌మెంట్" అంశంపై ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సుశాంత్ గాదే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణలో ఏఐ ఆధారిత స్మార్ట్ పరిష్కారాలు సుస్థిర భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు. అదేవిధంగా "ఫ్రమ్ క్లాస్‌రూమ్ టు కెరీర్" అంశంపై నిర్వహించిన మరో అవగాహన సదస్సులో ఎడిపి సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ అప్లికేషన్ డెవలపర్ వెంకట ఇన్నమూరి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు విద్యార్థి దశ నుంచే స్పష్టమైన కెరీర్ వ్యూహాలు రూపొందించుకుని, ఐటీ రంగ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

# నిజామాబాద్ Nizamabad



## బాన్సువాడ గ్రామీణ మండలం, తన సొంత గ్రామం పోచారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

**కోటగిరి, ఆగస్టు 29, ప్రజా జ్యోతి.** ఎస్ఐఆర్ నోటీసులపై అధికారులతో ఆరా అర్హులైన ఒక్కరి ఓటు హక్కు కూడా కోల్పోకుండా చూడాలి – పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ గ్రామీణ మండలం తన స్వగ్రామమైన పోచారంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి తన చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ..కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత పెరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్ ఐ ఆర్ నోటీసులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న పోచారం శ్రీనివాసరెడ్డి అర్హత ఉన్న ఒక్కరి ఓటు హక్కు కూడా కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అర్హులైన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎవరి ఓటు హక్కు తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డిఓ శ్రీ రవీందర్ రెడ్డి గారు, బాన్సువాడ గ్రామీణ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన బాల్కొండ ఎమ్మార్వో

**బాల్కొండ, (ప్రజా జ్యోతి )ఆగస్టు 29** శ్రీరాంపూర్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాలోని తప్పులను సవరించే కార్యక్రమంలో భాగంగా బాల్కొండ మండలంలోని శ్రీరాంపూర్ గ్రామంలో జరుగుతున్న సవరణ ప్రక్రియను బాల్కొండ ఎమ్మార్వో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఓటర్ల వివరాల నమోదు, తప్పుల సవరణ, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఓటర్ల వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, సవరణల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు ఉంటే నిర్ణీత ప్రక్రియ ద్వారా సరిచేసుకోవాలని ఎమ్మార్వో శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లగొండ పద్మ ఎర్రన్న, ఉపసర్పంచ్ పెద్ది విలాస్,బి ఎల్ ఓ రాజేందర్,బి ఎల్ ఎ లు,ప్రజలు పాల్గొన్నారు.



## మహిళా సమైక్య 19వ వార్షిక మహాసభ సమావేశాలు

**బాల్కొండ, (ప్రజా జ్యోతి) ఆగస్టు 29** బాల్కొండ మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో 19వ మహాజన సభ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబందించి, ఈ సమావేశంలో ఆర్థిక లావాదేవీలు కార్యదర్శి జయంతి చదివి వినిపించటం,ఆమోదం తీసుకోవటం జరిగింది. 2025-2026లో సమాఖ్య అర్జించిన లాభం 2,26.526 గత సంవత్సరం 2024-2025 సంవస్సరం కంటే ఈ సంవస్సరం 1,64.106 రూపాయలు ఎక్కవ లాభం రావటం జరిగింది. ఈసీ పదాధికారుల ఖాళీలు భర్తీ చేయటం జరిగింది. అధ్యక్షురాలు గా బి.స్వరూప,కిషన్ నగర్ గ్రామం కార్యదర్శి గా ఆరెపల్లి రాజ్యలక్ష్మి, బాల్కొండ కోశాధికారి గా ఎస్.శ్రీలత బాల్కొండ గ్రామం ఎన్నిక కావటం జరిగింది. విరిచే ఏపీఎం ప్రమాణ స్వీకారం చేయించటం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్ సాయి దర్శన్ రెడ్డి హాజరు కావటం జరిగింది. ఈ కార్యక్రమానికి 25 గ్రామ సంఘాల అధ్యక్షులు, ఏపీఎం గంగారాం, సిబ్బంది నవీన్,శుష్మ, స్వరూపరాణి, సాయన్న, యుగేందర్ పాల్గొన్నారు.







## గోవింద నామస్మరణతో మార్మోగిన తెలంగాణ తిరుమల

**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 29:** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ శివారులో వెలసిన తెలంగాణ తిరుమల దేవస్థానం శ్రావణ శనివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 'గోవిందా.. గోవిందా.. ఏడుకొండలవాడా వెంకటరమణ గోవిందా' అనే నామస్మరణతో శ్రీవారి గిరులు మార్మోగిపోయాయి. శ్రావణమాసం సందర్భంగా భక్తులు ప్రత్యేక వాహనాల్లో, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన వాహనాల్లో కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. కొందరు భక్తులు కాలినడకన కొండను చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న భక్తులు తమ కుటుంబాలను చల్లగా చూడాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, శంభు రెడ్డి ఆధ్వర్యంలో వర్ష యాగం నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. బాన్సువాడ నుంచి కొండ వరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడిచేలా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషి చేశారు. కొండ దిగువ నుంచి పైభాగం వరకు భక్తుల కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. మహిళలు స్వచ్ఛందంగా సేవలందిస్తూ భక్తులకు సహకరించారు. బీర్కూర్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా







అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ అప్పారావు, బీర్కూర్ తాండ సర్పంచ్ దేవి సింగ్, ఆలయ కమిటీ సభ్యులు నరసరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువత కొండపైనే ఉండి భక్తులకు స్వామివారి దర్శనం సులభంగా జరిగేలా స్వచ్ఛందంగా సేవలందించారు. యువత సేవలను ఆలయ కమిటీ, భక్తులు అభినందించారు.

## ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవం






**బాల్కొండ, (ప్రజా జ్యోతి) ఆగస్టు 29** బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు భాష గొప్పతన్నం గురించి విద్యార్థులు వివరించారు. అదే విధంగా జాతీయ క్రీడా దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ఆవరణంలో క్రీడా విన్యాసాలను నిర్వహించి అతిథులను ఆకట్టుకునారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విఘ్నేశ్వర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, ఉపాధ్యబృందం ఈ కార్యక్రమంలో పాల్గొనారు.

## సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయానికి భక్తుల పాదయాత్ర



**డోంగ్లి ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా భక్తులు మూడు రాష్ట్రాల సరిహద్దులో గల మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు శనివారం భారీ సంఖ్యలో పాదయాత్రతో చేరుకున్నారు. జుక్కల్ మండలంలోని మాదాపూర్ హంగర్గా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు భజన కీర్తనలతో దాదాపుగా 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడంతో ఆంజనేయస్వామి ఆలయం భక్తుల సందడితో కిక్కిరిసిపోయింది. అన్నదానాలతో ఆలయ ఆవరణం భక్తులతో సందడిగా కనిపించింది. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ అధికారులు భక్తుల సహాయార్థం ముమ్మర ఏర్పాట్లు చేశారు.

ప్రజాజ్యోతి

# సంగారెడ్డి SANGAREDDY

## రెండు గంటల్లో వాహనం దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

☆ చాకచక్యంగా ద్విచక్ర వాహనం స్వాధీనం ☆ నారాయణఖేడ్ ఎస్సై రాసుల శ్రీశైలం

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 29:** ద్విచక్ర వాహనం దొంగతనం జరిగిన రెండు గంటల్లోనే కేసును ఛేదించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నారాయణఖేడ్ ఎస్సై రాసుల శ్రీశైలం అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధి హట్యా నాయక్ తండాకు చెందిన మేఘావత్ హన్మ నాయక్ తన హీరో ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనం టీఎస్15 ఈటీ9659ను శుక్రవారం రాత్రి ఇంటి ముందు నిలిపి ఉంచాడు. ఉదయం లేచి చూసేసరికి వాహనం కనిపించకపోవడంతో నారాయణఖేడ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న నారాయణఖేడ్ ఎస్సై రాసుల శ్రీశైలం వెంటనే దర్యాప్తు చేపట్టి, సిబ్బందితో కలిసి



చాకచక్యంగా వ్యవహరించారు. సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారాన్ని సేకరించి దర్యాప్తు కొన సాగించగా, దొంగిలించబడిన వాహనం నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ శివారులో గల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు. దొంగతనం జరిగిన కొద్ది గంటల్లోనే వాహనాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవడంపై బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. వాహన దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో నిలిపి ఉంచడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కార్యదర్శిపై సర్పంచ్ భర్త దాడికి యత్నం

☆ కేసు నమోదు విచారణకు ఆదేశాలు ఎస్సై రవి గౌడ్

**కల్హేర్, ఆగస్టు (ప్రజా జ్యోతి):** కల్హేర్ మండలంలోని బీబీపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి నక్కబాల వెంకట రంగయ్యపై సర్పంచ్ భర్త దాడికి యత్నించిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సై రవిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ పంచాయతీలో దోమల నివారణకు మందుల పిచికారీ చేసే విషయంలో కార్యదర్శి, సర్పంచ్ భర్త మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. దోమల బెడదను నివారించేందుకు వార్డు సభ్యులు మందులు కొనుగోలు చేసి తీసుకువచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం సర్పంచ్ భర్త కార్యదర్శి వద్దకు వెళ్లి మందులు ఎందుకు పిచికారీ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ విషయమై ఇద్దరి మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. అనంతరం సర్పంచ్ భర్త కార్యదర్శిపై దాడి చేసేందుకు యత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై జిల్లా



పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి రాజు కల్హేర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలాంటి దుస్సంఘటనలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి కార్యదర్శులపై భద్రత కల్పించడానికి తక్షణ సహాయం అందించాలని వారు పిలుపునిచ్చారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవిగౌడ్ తెలిపారు.





## మెట్ల నిర్మాణంపై వివాదం.. ముగ్గురిపై కేసు: ఎస్ఐ రవి గౌడ్

☆ మాసాన్‌పల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ ☆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు.. దర్యాప్తు కొనసాగింపు

**కల్హేర్: 29.ఆగస్టు. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో ఇంటి ముందు మెట్ల నిర్మాణం విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిపై కల్హేర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**వాగ్వాదం నుంచి ఘర్షణకు**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎంబరి నాగార్జున ఇంటి ముందు మెట్లు నిర్మిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన మాల్పెద్ది నారాయణ, అతని కుమారుడు దత్తు, అల్లుడు పండరి అక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి వాగ్వాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అనంతరం పరిస్థితి ఘర్షణకు దారితీసినట్లు తెలిపారు.

**ఇద్దరికి గాయాలు**

ఘర్షణలో నారాయణ, అతని కుమారుడు మహేంద్ర గాయపడినట్లు బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటనపై కల్హేర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు.

**దర్యాప్తు కొనసాగింపు**

బాధితుల ఫిర్యాదు మేరకు మాల్పెద్ది నారాయణ, దత్తు, పండరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎస్సై రవిగౌడ్ పర్యవేక్షణలో ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నదని, గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది..

## రసాయన శాస్త్రంలో కిరణ్ కుమార్‌కు పీహెచ్‌డీ

☆ నూతన ఔషధ సమ్మేళనాల పరిశోధనలో కీలక అధ్యయనం ☆ ఫావిపిరావిర్ తయారీ విధాన అభివృద్ధిపై విశేష పరిశోధన

**పటాన్ చెరు (ప్రజాజ్యోతి) ఆగస్టు 29:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వున్నం కిరణ్ కుమార్ డాక్టరేట్ పట్టాకు అర్హత సాధించారు. ఔషధ రసాయన శాస్త్ర రంగంలో వినూత్న పరిశోధన నిర్వహించిన ఆయన సిద్ధాంత వ్యాసాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించి పీహెచ్‌డీ పట్టాకు అర్హత పొందారు.'ఎస్-బినోల్ ఫాస్ఫేట్, 2,4-థయాజోలిడిన్ డయోన్ ఉత్పన్నాల సంశ్లేషణ, వాటి జీవక్రియాశీలతల పరిశీలన, ఫావిపిరావిర్ తయారీ విధాన అభివృద్ధి' అనే అంశంపై కిరణ్ కుమార్ పరిశోధన చేపట్టారు. ఈ పరిశోధనకు



గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనకదుర్గా భాస్కర్ యమాజాల మార్గదర్శకత్వం వహించారు. కిరణ్ కుమార్ పరిశోధన గణనీయమైన చికిత్సా సామర్థ్యం కలిగిన నూతన హెటెరోసైక్లిక్ సమ్మేళనాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ మూల్యాంకనంపై ప్రధానంగా దృష్టి సారించింది. యాంటీవైరల్ ఔషధమైన ఫావిపిరావిర్ కోసం మెరుగైన, విస్తరించదగిన సంశ్లేషణ ప్రక్రియను అభివృద్ధి చేయడంతో పాటు యాంటీ బాక్టీరియల్, యాంటీ డయాబెటిక్, యాంటీ క్యాన్సర్ కార్యకలాపాలకు ఉపయోగపడే ఆశాజనకమైన ఎస్-బినోల్ ఫాస్ఫేట్, 2,4-థయాజోలిడిన్ డయోన్ ఉత్పన్నాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ పరిశోధన ద్వారా పారిశ్రామిక అనువర్తనాలకు ఉపయోగపడే ఆచరణాత్మక సంశ్లేషణ పద్ధతులు అందుబాటులోకి రావడంతో పాటు, భవిష్యత్ ఔషధ అభివృద్ధి, ప్రీ-క్లినికల్ పరిశోధనలకు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు. కిరణ్ కుమార్ డాక్టరేట్ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. ఔషధ రసాయన శాస్త్ర పరిశోధనకు కిరణ్ కుమార్ చేసిన విలువైన కృషిని ప్రశంసించారు.

## పెద్ద చింతకుంట గ్రామంలో విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

☆ బట్టలు ఆరవేస్తుండగా ప్రమాదం ☆ ఇద్దరు పిల్లలకు తల్లి దూరం

**నర్సాపూర్ ఆగస్టు 29:** బట్టలు ఆరవేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై పట్నం లావణ్య (30) మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో శనివారం నాడు చోటుచేసుకుంది.గ్రామస్తుల వివరాల ప్రకారం లావణ్య ఇంటి పక్కనే ఉన్న పశువుల షెడ్డులో బట్టలు ఆరవేస్తుండగా ఇనుప దండెంకు విద్యుత్ వైరు తగిలి ఉండటాన్ని గమనించలేదు. దండెంను తాకడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాద సమయంలో సమీపంలో ఎవరూ లేకపోవడంతో ఆమెను కాపాడే అవకాశం లేకపోయింది.మృతురాలికి 12 ఏళ్ల కుమారుడు, 8 ఏళ్ల కుమార్తె ఉన్నారు. లావణ్య మృతితో కుటుంబ సభ్యులు



కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# కమనీయం రథోత్సవం రమణీయం

☆ కన్నుల పండుగ రాజరాజేశ్వరుని రథోత్సవం
☆ రాజేశ్వరుని స్మరణతో మార్మోగిన లచ్చపేట ☆ పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**దుబ్బాక ప్రతినిధి, ఆగస్టు 29( ప్రజా జ్యోతి)** కన్నుల పండుగ రాజరాజేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగిందని కౌన్సిలర్‌లు నందాల శ్రీకాంత్ బడుగు రాజులు అన్నారు. శనివారం









రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట వార్డులో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి రథోత్సవం పట్టణ పురవీధుల గుండా భక్తుల కోలాటాల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ప్రతి ఏటా శ్రావణమాసంలో స్వామివారి రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. రథోత్సవాన్ని పెద్ద గుడి నుండి మొదలుకొని లచ్చపేటలోని ప్రధాన విదుల మీదుగా కొనసాగించడం జరిగిందన్నారు. ఇట్టి రథోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసి తీర్థప్రసాదలు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబ్యాదా సిద్ధిరాములు, మాజీ కౌన్సిలర్ కురపాటి బంగారయ్య, గ్రామస్తులు వంజరి అనిల్, బొమ్మెర మురళి శ్రీశైలం, శివ, అర్జున్ ,గాజుల యాదగిరి రమేష్, ప్రవీణ్ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ జాబితాపై బీజేపీ నిరసన



**సిద్ధిపేట రూరల్, ఆగస్టు 29 ,(ప్రజాజ్యోతి):** రైతులు తమ సొంత పట్టా భూముల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల బీజేపీ అధ్యక్షులు అన్నసరం సురేష్ గౌడ్ డిమాండ్ చేశారు.రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ పిలుపు మేరకు సిద్దిపేట మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షులు అన్నసరం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌మీట్ నిర్వహించారు.కార్యక్రమానికి మండల ప్రభారి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వల్లేపురెడ్డి రజినీకర్ రెడ్డి హాజరై మాట్లాడారు.పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు తదితర అంశాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ సమస్యపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ నెల 31న సోమవారం ఉదయం 10 గంటలకు సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించే మహాధర్నాకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ధర్నాలో పాల్గొని రైతుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించనున్నారు.రైతుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ మహాధర్నాకు సిద్దిపేట నియోజకవర్గంలోని రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రజినీకర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ ప్రెస్‌మీట్‌లో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తినేని రాజు, మండల ప్రధాన కార్యదర్శి బోయిని సురేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరకాల తిరుపతి రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బైతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు వైద్య పరీక్షలతో వ్యాధులను నయం చేసుకోవచ్చు

☆ నివా బుపా ఆరోగ్య బీమా సంస్థ సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు




**సిద్దిపేట అర్బన్, ఆగస్టు29(ప్రజాజ్యోతి):-** ముందుస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధులను తొలిదశలోనే గుర్తించి, సరైన చికిత్సతో నయం చేసుకోవచ్చని నివా బుపా సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు.సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ సోమవారం సిద్దిపేట పట్టణంలోని తమ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తామని పేర్కొన్నారు. సిద్దిపేట పట్టణంలోని యాక్సిస్ బ్యాంక్ పైన ఉన్న నివా బుపా ఆరోగ్య బీమా కార్యాలయంలో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు.సిద్దిపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నివా బుపా సిబ్బంది సామ్యూల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి
# ఆలయంలో ఘనంగా గోపూజ

☆ తన తల్లి జ్ఞాపకార్థం గోశాలకు విరాళం అందజేత

**మర్కూక్ ఆగస్టు 29(ప్రజాజ్యోతి )ప్రజాజ్యోతి )** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శనివారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గతంలో పాములపర్తి గ్రామంలో ఉన్నటువంటి గ్రామ పురోహితులు రాధాకృష్ణ పంతులు భార్య సుగుణ భాయ్ జ్ఞాపకార్థం వారి కుమార్తె విజయ అల్లుడు మనోహర్ రామాలయంలో గోపూజ చేసి గోశాలకు 5000 రూపాయలు విరాళం ఆలయ వ్యవస్థాపకులు ఎస్.హనుమంతరావు(హరి పంతులు)కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత మా అమ్మ పేరున రామాలయంలో గోపూజ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అనీష్ త్రిపాటి,బేతి వెంకటరెడ్డి,తలకొక్కుల మల్లేశం, చారి తదితరులు పాల్గొన్నారు.



# వంటగది, గురుకుల ప్రాంగణంలో పారిశుధ్యం పాటించాలి

☆ సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి ☆ జిల్లా కలెక్టర్ హైమావతి

**మిరుదొడ్డి, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి):** విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా గురుకుల వంటగది, ప్రాంగణంలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురుకుల ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని ఆల్వాల్--చెప్యాల చౌరస్తాలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన తయారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వంట చేసిన అన్నం, పప్పు,









బెండకాయ కూర, రసం, పెరుగును పరిశీలించి, కూర నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు. కామన్ డైట్ మెనూ ప్రకారం గుడ్డు ఎందుకు పెట్టలేదని వంట సిబ్బందిని ప్రశ్నించగా, సాయంత్రం ఎగ్ బజ్జి పెట్టేందుకు గుడ్లు ఉడకబెడుతున్నట్లు వారు తెలిపారు. కూరగాయలను నాణ్యమైనవే వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. వంటగది అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వంట పూర్తయిన వెంటనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి సమయాల్లో వంటగదిని శుభ్రం చేసుకోవాలని సూచించారు. పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థుల వద్దకు వెళ్లి భోజనం నాణ్యత, రుచి, రోజువారీ మెనూ అమలు తీరుపై ఆరా తీశారు. భోజనం రుచిగా ఉందని, మెనూ ప్రకారమే అందిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు. ఆహారాన్ని బాగా నమిలి తినాలని, ఆహారాన్ని వృథా చేయకూడదని విద్యార్థులకు సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని తెలిపారు.

# కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు నిరుపేదలను ఆదుకోవాలి

☆ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుంటే పోరాటం తప్పదు ☆ సెప్టెంబర్ 8న ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష
☆ రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి

**సిద్దిపేట అర్బన్ ఆగస్టు29 (ప్రజాజ్యోతి):-** రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు రెడ్డి సామాజిక వర్గంలోని నిరుపేదలను ఆదుకోవాలని రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జరిగిన జిల్లా రెడ్డి జేఏసీ కార్యవర్గ సమావేశం లో సెప్టెంబర్ 8న హైదరాబాద్‌లో నిర్వహించే నిరసన దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నప్పటికీ రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెడ్డి సామాజిక వర్గాన్ని ఆదుకుంటామని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో పలు రెడ్డి బహిరంగ సభల్లో హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని రెండేళ్ల క్రితం ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెడ్డి సామాజిక వర్గం కోసం హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమిని కేటాయించిందని, ప్రస్తుతం ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు బీమా పథకాన్ని కూడా ఎత్తివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.రెడ్డి సామాజిక వర్గం సమస్యలు, హక్కుల సాధన కోసం సెప్టెంబర్ 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో వేలాది మందితో నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని రెడ్డి సామాజిక వర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా రెడ్డి జేఏసీ గౌరవ అధ్యక్షులు మా రెడ్డి రాంలింగారెడ్డి, అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్కిస తిరుపతిరెడ్డి, దుర్గారెడ్డి, ఇర్రి ఉమారెడ్డి, చల్లారం పద్మారెడ్డి, వంగ శైలజారెడ్డి, గూడ పద్మారెడ్డి, పాతూరి వెంకట్‌రెడ్డి, పార్తివరెడ్డి, సంతోష్‌రెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, అయిలేని గాల్‌రెడ్డి, లింగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గూడ బాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# దామరకుంటలో వైభవంగా ప్రారంభమైన గ్రామ దేవతల పండుగలు

☆ రెండు రోజుల పాటు ఉత్సవాలు ☆ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్

**మర్కూక్ ఆగస్టు 29(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో శనివారం గ్రామ దేవతల పండుగలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గ్రామంలోని శతాబ్దాల నాటి సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాలను ఘనంగా మొదలుపెట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కాంక్షిస్తూ గ్రామస్తులందరి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవతలైన పెద్దమ్మ తల్లి, దుర్గమ్మ తల్లి, పోచమ్మ తల్లితో పాటు గ్రామ రక్షణ దేవత అయిన బొడ్రాయికి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించనున్నారని పేర్కొన్నారు. ెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ ఆధ్యాత్మిక ఉత్సవాల్లో గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ కోరారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాలనర్సింలు,నాయకులు శ్రీశైలం, బాలయ్య, ఏం బలరాజ్, పరమేష్, బాలచంద్రం, రమేష్, శ్రీను, ఏ బాలరాజు, జె నర్సింలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ పోతులూరి
# వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

☆ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బోధనలు అనుసరణీయం ☆ విశ్వకర్మ సంఘం నాయకులు పొన్నోజు బాలరాజు, రాళ్ళబండి బాలకృష్ణ

**మర్కూక్ ఆగస్టు 29(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం నాయకులు పొన్నోజు బాలరాజు, రాళ్ళబండి బాలకృష్ణలు మాట్లాడుతూ... జగద్గురువులు, కాలజ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సమాజానికి అందించిన బోధనలు ఎల్లప్పుడూ అనుసరణీయమని కొనియాడారు. ఆయన చూపిన ధర్మ మార్గం, సామాజిక సమరసత నేటి సమాజానికి ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల శాంతి సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని, రాబోయే తరాలకు మన సంస్కృతి, సాంప్రదాయాలను అందించినట్లవుతుందని వారు తెలిపారు. ఆలయ నిర్మాణానికి, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి సహకరిస్తున్నా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నోజు రామస్వామి, నాగారం ఆనందం, భాస్కర్, రమణయ్య, నాగారం మల్లేష్, సత్యనారాయణ, బాలనరసయ్య, బాకచారి, విశ్వకర్మ సంఘం నాయకులు గ్రామ ప్రముఖులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.







# మానవత్వానికి మారుపేరు విజయ్!

### ప్రమాదంలో కాలు కోల్పోయిన రాజేష్‌కు రూ.50 వేల ఆపన్నహస్తం



**మోమిన్‌పేట్ ఆగస్టు 29( ప్రజా జ్యోతి) :** ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని ఇజ్రా చిట్టెంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వందన భర్త విజయ్. అదే గ్రామానికి చెందిన రాజేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. రాజేష్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న విజయ్ చలించి పోయి, తనవంతు సాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టకాలంలో ఆర్థికంగా అండగా నిలవడమే కాకుండా, రాజేష్ కుటుంబానికి ధైర్యం చెప్పి "మీకు మేమున్నాం.. అధైర్యపడొద్దు" అంటూ భరోసా కల్పించారు. ప్రమాదం కారణంగా జీవితంలో ఎదురైన ఊహించని కష్టంతో బాధపడుతున్న రాజేష్‌కు విజయ్ అందించిన సహాయం ఎంతో ఊరటనిచ్చింది.

ప్రజా ప్రతినిధులుగా సేవ చేయడమే కాకుండా, తమ గ్రామంలో ఆపదలో ఉన్న వారికి వ్యక్తిగతంగా అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. విజయ్ చూపిన ఔదార్యం, సేవా గుణం, మానవతా దృక్పథం పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని వారు కొనియాడారు. డబ్బుతో చేసే సహాయం కంటే.. కష్టాల్లో ఉన్న మనిషికి ధైర్యం చెప్పి, అండగా నిలవడమే గొప్ప మానవత్వం అని విజయ్ మరోసారి నిరూపించారని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# 13వ వార్డులో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ

### – మ్యాపింగ్ సమస్యలు ఉన్న ఓటర్లు బీఎల్ఓలకు గడువులోగా వివరాలు సమర్పించాలి –– కౌన్సిలర్ మీర్ సమీనా తాహెర్ అలీ



**పరిగి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో పీఎస్ నంబర్లు 214, 215లకు సంబంధించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నోటీసులను వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహెర్ అలీ సమక్షంలో బీఎల్ఓలు నుస్రత్, నరసమ్మలు సంబంధిత ఓటర్లకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలకు సంబంధించిన అవసరమైన పత్రాలను గడువులోగా సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బీఎల్ఓల సహకారంతో అర్హులైన ప్రతి ఓటరుకు మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలు ఉన్న ఓటర్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా చూసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కైసర్ బేగ్, యూసుఫుద్దీన్, అంజాద్ కాలనీ వాసులు, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాండూర్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాక

### – బిజెపి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న యు రమేష్ కుమార్
### – ప్రమాణస్వీకారోత్సవాన్ని విజయవంతం చేద్దాం
### – బిజెపి రాష్ట్ర నాయకుడు బాలేశ్వర్ గుప్తా






**తాండూరు ఆగస్టు 29 ప్రజా జ్యోతి :** నేడు తాండూరు పట్టణంలోని వీర శైవ ఫంక్షన్ హాల్ నందు జరిగే బిజెపి జిల్లా అధ్యక్ష పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ గౌతమ్ రావు ముఖ్య అతిథులుగా హాజరు కానునట్లు బిజెపి రాష్ట్ర నాయకుడు యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా వెల్లడించారు. శనివారం రోజు తాండూర్ పట్టణంలోని బిజెపి జిల్లా అధ్యక్షుడు యు రమేష్ కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ అతిపిన్నవయసులోనే జిల్లా అధ్యక్ష పదవి చేపట్టనున్న రమేష్ కుమార్ కు మనమందరం సంయుక్తంగా మద్దతు తెలుపుతూ నేడు జరగబోయే జిల్లా అధ్యక్ష ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన బిజెపి అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో బిజెపి బలోపేతం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా జిల్లా వ్యాప్తంగా రాజకీయ సమీకరణల మార్పు కోసం తాండూర్ నుండే పునాది పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి భద్రేశ్వర్, విజయ్ కుమార్, రజినీకాంత్, కౌన్సిలర్ శ్రీకాంత్, పలువురు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి : అన్నారం గోపాల్ రెడ్డి



**కొంపల్లి, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) :** గణేష్ నిమజ్జన కార్యక్రమానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారం గోపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు కొంపల్లి డిప్యూటీ కమిషనర్ లావణ్యను కలిసి నిమజ్జన ఏర్పాట్లపై పలు అంశాలను వివరించారు.నిమజ్జన మార్గాల్లో రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, విద్యుత్ దీపాలు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వినాయక విగ్రహాలతో వచ్చే భక్తులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.అలాగే నిమజ్జన సమయంలో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ రద్దీని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని గోపాల్ రెడ్డి కోరారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు అందుబాటులో లేని జీపీఓ!

### – కార్యాలయంలో ఉండరు ఫోన్ చేసినా స్పందించరు
### – అంతారం జీపీఓపై ప్రజల్లో అసంతృప్తి



**తాండూరు ఆగస్టు 29, ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జీపీఓ నర్మదా వ్యవహారశైలిపై అంతారం, తదితర గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారి మండల కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదని, అత్యవసర పనుల నిమిత్తం ఫోన్ చేసినా కూడ స్పందించడం లేదని వారు ఆరోపిస్తున్నారు.రెవిన్యూ పంచాయతీ

ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జిపిఓ ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో భూములు, కులం, ఆదాయం తదితర ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన దరఖాస్తులపై సకాలంలో స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రజలు తీసుకొచ్చిన దరఖాస్తుల పరిశీలన, అవసరమైన సంతకాల విషయంలో కూడ జాప్యం జరుగుతుండటంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిపిఓ నిర్లక్ష్యం కారణంగా మాకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నా యని ప్రజలు పేర్కొంటున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా జీపీఓ విధులపై పర్యవేక్షణ పెంచాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. శనివారం రోజు కార్యాలయంలో అందుబాటులో లేక ఖాళీ కుర్చీ దర్శనమిస్తుంది. అదేవిధంగా పై అధికారులు చెప్పిన కూడ జిపిఓ వినిపించుకోవడం లేదని పలువురు చర్చించుకుం టున్నారు.

# తాండూరు రాజకీయాల్లో పెను మార్పులు రానున్నాయా!





### – 33 శాతం మహిళా రిజర్వేషన్ తో కొత్త సమీకరణాలు
### –మహిళా ప్రాతినిథ్యంపై యువతలో పెరుగుతున్న మక్కువ
### – తాండూరు రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే డిమాండ్
### –స్థానికులకే రాజకీయ అవకాశాలు ఇవ్వాలంటున్న ప్రజలు

**తాండూరు, ఆగస్టు 28, ప్రజా జ్యోతి :** తాండూరు అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయాల్లో రానున్న రోజుల్లో పెను మార్పులు చోటుచేసుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో తాండూరు నియోజకవర్గంలోనూ మహిళా ప్రాతినిథ్యంపై చర్చ ఊపందుకుంటోంది.

ఇప్పటివరకు తాండూరు రాజకీయాల్లో పురుషుల ఆధిపత్యమే ఎక్కువగా కొనసాగిందనే అభిప్రాయం స్థానికంగా ఉంది. అయితే మారుతున్న రాజకీయ పరిస్థితులు, మహిళల విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం, యువతలో వచ్చిన ఆలోచనా మార్పులతో ఇకపై మహిళలకు కూడా రాజకీయాల్లో కీలక అవకాశం ఇవ్వాలనే డిమాండ్ బలపడుతోంది.

మహిళా రిజర్వేషన్‌తో కొత్త ఆశలు రేపుతున్నాయి.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే అంశం ఇప్పటికే జాతీయ రాజకీయాల్లో కీలక అంశంగా మారింది. మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయడానికి నియోజకవర్గాల పునర్విభజనతో అనుసంధానం ఉన్నందున దీనిపై కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో చర్చ కొనసాగుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని మద్దతు ప్రకటించారు.

ఈ పరిణామాల నేపథ్యంలో తాండూరు నియోజకవర్గం మహిళలకు కేటాయిస్తే స్థానికంగా అనేక మంది మహిళా నాయకురాలు రాజకీయంగా తెరపైకి వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

**"మహిళలకు అవకాశం ఇవ్వాలి" :** తాండూరు ప్రాంతంలో రాజకీయంగా చురుకుగా ఉన్న మహిళలు తమకు కూడా అసెంబ్లీ స్థాయిలో ప్రాతినిథ్యం కల్పించాలనే ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణం వరకు మహిళలు స్థానిక సంస్థల్లో ఇప్పటికే వివిధ పదవుల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

పంచాయతీలు, మున్సిపాలిటీలు, సహకార సంఘాలు, మహిళా సంఘాలు తదితర రంగాల్లో పనిచేసిన అనుభవం ఉన్న మహిళలకు అసెంబ్లీ రాజకీయాల్లో కూడా అవకాశం కల్పిస్తే ప్రజా సమస్యలను మరింత సమర్థవంతంగా ప్రస్తావించే అవకాశం ఉంటుందని మహిళా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**స్థానికులకే అవకాశం ఇవ్వాలనే డిమాండ్ :** తాండూరు రాజకీయాల్లో మరో అంశం కూడా ప్రస్తుతం చర్చనీయాంశంగా మారుతోంది. నియోజకవర్గానికి చెందిన స్థానిక నాయకులు, స్థానిక సమస్యలపై అవగాహన ఉన్నవారికే రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలనే అభిప్రాయం కొందరు యువతలో వ్యక్తమవుతోంది.

"తాండూరు సమస్యలు తాండూరుకు చెందిన వారికే బాగా తెలుసు. స్థానికంగా ప్రజలతో మమేకమై ఉన్న నాయకత్వానికి అవకాశం రావాలి" అనే అభిప్రాయం యువతలో బలపడుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే ఇది ఏ ఒక్క రాజకీయ పార్టీకి పరిమితమైన అంశం కాకుండా, రాబోయే ఎన్నికల సమయంలో అన్ని పార్టీల అభ్యర్థుల ఎంపికపై ప్రభావం చూపే అంశంగా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**యువత ఆలోచనల్లో మార్పు :** ఇప్పటి యువత గతంలో మాదిరిగా కేవలం పార్టీ, వ్యక్తి ఆధారంగా రాజకీయాలను చూడటం లేదని, అభివృద్ధి, ఉద్యోగాలు, విద్య, మౌలిక వసతులు, మహిళా భద్రత, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

అదే సమయంలో మహిళలకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యత ఇవ్వాలని యువతలో ఒక వర్గం కోరుకుంటోంది. దీంతో రాబోయే ఎన్నికల్లో మహిళా అభ్యర్థులకు ప్రధాన పార్టీల నుంచి అవకాశం వస్తుందా? అనే ఆసక్తి నెలకొంది.

మహిళా లోకానికి రాజకీయ అవకాశం దక్కేనా?

తాండూరు నియోజకవర్గంలో మహిళలు రాజకీయంగా వెనుకబడిపోయారనే అభిప్రాయం కొందరిలో ఉంది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు రావడంతో ఇప్పటికే అనేక మంది మహిళలు ప్రజా జీవితంలోకి వచ్చారు. అయితే అసెంబ్లీ స్థాయిలో మహిళా ప్రాతినిథ్యం మాత్రం ఆశించిన స్థాయిలో లేదనే చర్చ ఉంది.

తాండూరు నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అవుతుందా లేదా అన్నది నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్పష్టతకు రాదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

రాబోయే రోజుల్లో ఆసక్తికర పరిణామాలు?

తాండూరు రాజకీయాల్లో ఇప్పటికే వివిధ వర్గాలు తమ రాజకీయ భవిష్యత్‌పై లెక్కలు వేసుకుంటున్నాయి. ఒకవైపు మహిళా రిజర్వేషన్ అంశం, మరోవైపు స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్, ఇంకోవైపు యువతలో మారుతున్న రాజకీయ ఆలోచనలు–––ఈ మూడు అంశాలు కలిస్తే రాబోయే కాలంలో తాండూరు రాజకీయ సమీకరణాల్లో మార్పులు రావచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మహిళలకు అవకాశం వస్తే ఏ పార్టీ నుంచి ఎవరు ముందుకు వస్తారు? స్థానిక మహిళా నాయకుల్లో ఎవరికి బలమైన ప్రజా మద్దతు ఉంది? ప్రధాన రాజకీయ పార్టీలు మహిళా అభ్యర్థికి అవకాశం ఇస్తాయా? స్థానికత అంశం ఎంతవరకు ప్రభావం చూపుతుంది? అనే ప్రశ్నలకు రానున్న రోజుల్లో సమాధానం లభించే అవకాశం ఉంది.

మొత్తంగా చూస్తే.. తాండూరు రాజకీయాల్లో మహిళా ప్రాతినిథ్యంపై చర్చకు తెరలేచింది. 33 శాతం మహిళా రిజర్వేషన్ల పై జాతీయ స్థాయిలో జరిగే పరిణామాలతో రాబోయే ఎన్నికల్లో తాండూరు రాజకీయాలకు కొత్త దిశను చూపుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

### వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలో కార్యాచరణకు శ్రీకారం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 29(ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు నేతృత్వంలో ఎమ్మెల్యేల సమావేశం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలో పార్టీ శ్రేణులు కార్యాచరణకు సిద్ధమవుతున్నారు..ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు,ముఖ్యనాయలతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి మాజీ మంత్రి మల్లారెడ్డి,ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు,కేపీ వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డిలతో పాటుగా ముఖ్యనాయకులు హాజరయ్యారు. జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పరిస్థితి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై సమావేశంలో నాయకులు విస్తృతంగా చర్చించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం, అభివృద్ధి పనుల్లో జాప్యం, సంక్షేమ పథకాల అమలులో నెలకొన్న ఇబ్బందులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లేలా సమరభేరి మోగించాలని ఈ సమావేశంలో నాయకులు నిర్ణయించారు.ప్రభుత్వ వైఫల్యాలను కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి.. వాటిపై ప్రభుత్వాన్ని నిలదీసేలా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముమ్మర కార్యక్రమాలను చేపట్టాలని ఈ సమావేశం నిర్ణయించింది. ముఖ్యంగా మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలో 22ఏ సమస్య,అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, సంక్షేమ పథకాలు తదితర స్థానిక సమస్యలపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా నాయకులు నిర్ణయించారు.1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏం దక్కింది? ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు? గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎన్ని కొనసాగిస్తున్నారు? అనే అంశాలను ప్రజల ముందుంచి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సమరభేరికి సిద్ధం కావాలని జిల్లా సమావేశంలో నాయకులు నిర్ణయించారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రశ్నిస్తుందని జిల్లా నాయకత్వం స్పష్టం చేసింది.

### ఎలివేటెడ్ కాలిడా నిర్మాణానికి భూమిఇచ్చిన

# యజమానులకు రెండవ దశ చెక్కులు విడుదల

### – అల్వాల్ మండల భూ యజమానులకు చెక్కులు అందజేసిన కలెక్టర్ మోహన్ చౌదరి

**ఉప్పల్, ఆగస్ట్ 29, ప్రజాజ్యోతి :** సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన అల్వాల్ మండల భూ యజమానులకు రెండవ విడత లో చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి.

శనివారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి 7,222 చదరపు గజాల స్థలాన్ని ఇచ్చిన 63 మంది అల్వాల్ మండల భూ యజమానులకు డిఆర్ఓ మాలతితో కలిసి జిల్లా కలెక్టర్ 96.5 కోట్ల రూపాయల పరిహార నిధుల చెక్కులు అందజేసారు.





# బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

### –నేడు జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి హాజరు
### –శుభాకాంక్షలు చెప్పిన బిజెపి నాయకుడు పి రాములు



**తాండూరు ఆగస్టు 29 ప్రజా జ్యోతి :** తాండూరు అసెంబ్లీ నియోజకవర్గం పెద్దేముల్ మండలం గాజిపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి రమేష్ కుమార్‌ను బిజెపి నాయకుడు రాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి రమేష్ జిల్లా అధ్యక్ష పదవి చేపట్టడం సంతోషకరమని చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్ష పదవి రావడం కోసం ఎంతో శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి కార్యకర్తగా పనిచేస్తూ బిజెపి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ కార్యకర్తలకు ప్రజలకు సన్నిహితంగా ఉంటూ ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి భద్రేశ్వర్,రజిని కాంత్, రాములు, తదితరులు ఉన్నారు.

# హబ్సిగూడలో అట్టహాసంగా నేషనల్ లెవెల్ కో-కో పోటీలు

### – హబ్సిగూడలోని సెయింట్ జోసఫ్ స్కూల్ లో నేషనల్ లెవెల్ కో-కో పోటీలు
### – ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేసిన శాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి
### – క్రీడాకారులను అభినందించిన హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి



**ఉప్పల్, ఆగస్ట్ 29, ప్రజాజ్యోతి :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హబ్సిగూడలోని సెయింట్ జోసఫ్ స్కూల్ ఆద్వర్యంలో నిర్వహించిన సిబిఎస్ సి ఇ గేమ్స్ & స్పోర్ట్స్ 2026––కో-కో (బాయ్స్) నేషనల్ లెవెల్ పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ కె. శివసేన రెడ్డి హాజరై విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు క్రీడల్లో ప్రతిభ చూపి ఫస్ట్ ప్రైజ్, సెకండ్ ప్రైజ్, థర్డ్ ప్రైజ్ సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగుతున్న ప్రతి విద్యార్థి అభినందనీయుడని తెలిపారు. జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమంలో ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ తో పాటు బీఎన్ రెడ్డి నగర్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ గణేష్ రెడ్డి, మెరుగు రమేష్ రెడ్డి, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రంగనాథ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ప్రేమ్,బాపి రెడ్డి హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుండు రాజన్న, మాలు నాయక్, సుమన్ నాయక్, వినోద్ నాయక్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 29 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు పర్యవేక్షణ

### – అభివృద్ధిలో చిల్కానగర్ డివిజన్ నెంబర్ వన్
### – మాజీ కార్పొరేటర్ బన్నాల
### – బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్, ఆగస్టు 29, ప్రజాజ్యోతి :** బీరప్ప గడ్డ డివిజన్లోని ఏఆర్‌కె రెసిడెన్సి ఎదురుగా ఉన్న గల్లీలో శంకరయ్య కిరాణం (వరమ్మ ఇంటి) నుండి ముదిరాజ్,గౌడ్ స్మశాన వాటిక వైపు వంజరి నర్సింగ్ రావు ఇంటి వరకు సుమారు 29 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఎంఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్లో అభివృద్ధి పనులు



నిరంతరంగా సాగుతున్నాయని డివిజన్ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఎంఎంసి కార్పొరేషన్ అధికారులకి ముఖ్యంగా జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.బీరప్ప గడ్డ డివిజన్ ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులతో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో కంటే ఎక్కువ అభివృద్ధి చేసి నంబర్ 1 డివిజన్ గా తీర్చిదిద్దే విధంగా పని చేసుకుంటూ ముందుకు సాగుతున్న మహిళ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అని తెలు పుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు సేకరించి డివిజన్ ని నెంబర్ 1 స్థాయికి తీసుకువచ్చామని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బీరప్ప గడ్డ డివిజన్ ప్రజల తరపున కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరి నర్సింగ్ రావు, శ్రీనివాస్ యాదవ్, వంజరి బాలాజీ, తిరు పతి యాదవ్ వెంకట్ రెడ్డి, బంటి గౌడ్,ప్రవీణ్ రెడ్డి,వరమ్మ, శంకరయ్య, బస్తీ వాసులు మొదలగువారు పాల్గొన్నారు.

# విద్యతోపాటు యువత క్రీడారంగల్లో రాణించాలి

### ... క్రీడలకు ఆకాశమే హద్దు

రాయికల్, ఆగష్టు 29 (ప్రజా జ్యోతి)
విద్యతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు, యువత రాణించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.శనివారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులను,తెలుగు పండితులను సాలువ మెమొంటోతో ఘనంగా సన్మానించారు.అనంతరం రాయికల్ బాయ్స్ హై స్కూల్ లో బాస్కెట్ బాల్ స్టేట్ పూర్వ క్రీడాకారులు వాసం ప్రసాద్,దాసరి



గంగాధర్,బందెల శ్రీనివాస్,తాటిపాముల శ్యామ్,కుర్మ సుదర్శన్ రెడ్డి, దేవేందర్ల సహకారంతో 15 వేల రూపాయలతో బాస్కెట్ బాల్ కోర్టు లో రింగ్స్,కలర్లు, బాస్కెట్ బాల్ ను అందించి కోర్టును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత,విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహద పడతాయన్నారు.గ్రామీణ క్రీడాకారులను గుర్తించి క్రీడలపై అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడం లో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.క్రీడాకారులను తయారు చేసి జిల్లా,రాష్ట్ర స్థాయిలో రాణించేలా తీర్చిదిద్ది రాయికల్ మండలానికి పేరు తేవాలన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి దూరం చేసి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య,మ్యకల రమేష్, మచ్చశేఖర్,దాసరి గంగాధర్,కుర్మ సుదర్శన్ రెడ్డి,ఆడెపు రాంప్రసాద్,బాలే నిఖిల్, సాంబారు శ్రీనివాస్,పులి రమేష్,సామల్ల సత్యనారాయణ, వ్యాయామ,తెలుగు పండిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి,

### రాస్తారోకో చేపట్టిన బీజేపీ నాయకులు,

ఎండపల్లి, ఆగస్టు 29, ప్రజా జ్యోతి
విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండలాధ్యక్షుడు రావు హనుమంతరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొమ్ము రాంబాబు ఆధ్వర్యంలో మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద లక్షెట్టిపేట కరీంనగర్ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడంతో విద్యార్థులు కళాశాలల్లో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువులకు రీయింబర్స్‌మెంట్



ఎంతో కీలకమని తెలిపారు. బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతోందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# గ్రామ అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలి :ఎంపీడీఓ స్వరూప

కొడిమ్యాల,ఆగస్ట్ 29,(ప్రజాజ్యోతి):
గ్రామాల వాస్తవ అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ఎంపీడీఓ స్వరూప అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వికసిత్ భారత్ గ్రామపంచాయతీ ప్రణాళికల్లో భాగంగా మండలంలోని శ్రీరాములపల్లి, తురక కాశీనగర్ గ్రామపంచాయతీల్లో 2026–27 సంవత్సరానికి చేపట్టాల్సిన పనుల గుర్తింపునకు తొలి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో అందుబాటులో ఉన్న వనరులు, ఇప్పటివరకు ఉన్న ఆస్తులు, మౌలిక




వసతులు, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి వసతులు, విపత్తు నిర్వహణ అనే నాలుగు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పనుల ఎంపిక, అవసరాల గుర్తింపు, ప్రణాళిక తయారీ విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూలు పంపిణీ చేసిన సర్పంచ్ శ్రావణి హరీష్

ధర్మారం,ఆగస్టు 29(ప్రజా జ్యోతి);"
పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన షూలను గ్రామ సర్పంచ్ శ్రావణి హరీష్ శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు షూలను అందజేసి,వారి విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం




అందిస్తున్న వివిధ రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యలో రాణించాలని సర్పంచ్ ఆకాంక్షించారు.విద్యార్థుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూలు తదితర సౌకర్యాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత,నాగెల్లి సౌజన్య,ఉప సర్పంచ్ పూసాల మల్లేశం, వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య,కాంపెల్లి కొమురయ్య,జిల్లాల కాంతారాజు,వెల్మదాసరి అంజమ్మ,కర్నె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పనులు పకడ్బందీగా.. వేగవంతంగా పూర్తి చేయాలి

- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం
- అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆదేశం

మేడిపల్లి,ఆగస్టు29 ప్రజా జ్యోతి
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ రికార్డులను మరింత పకడ్బందీగా రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వం, పారదర్శకతతో పనులు నిర్వహించాలని సూచించారు. దమ్మన్నపేటలో క్షేత్రస్థాయి పరిశీలన శనివారం మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో కొనసాగుతున్న నాన్ కెడస్ట్రల్ రీ సర్వే, ఎంజాయ్‌మెంట్ రీ సర్వే పనులను అదనపు కలెక్టర్ బి.ఎస్. లత క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది.. ఇంకా ఎంత మేర సర్వే చేయాల్సి ఉంది.. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలేమిటని సంబంధిత రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల వారీగా ఉన్న భూ విస్తీర్ణం, సర్వే నంబర్ల వివరాలను పరిశీలించిన ఆమె ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా రీ సర్వే



నిర్వహించాలని అధికారులకు సూచించారు. రీ సర్వే సందర్భంగా రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతికతతో భూముల సర్వే రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని బి.ఎస్. లత తెలిపారు. గ్రామ సరిహద్దులను పక్కాగా నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాలను వినియోగిస్తూ వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని తెలిపారు.రీ సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లకు సంబంధించి స్పష్టత ఏర్పడుతుందని, భవిష్యత్తులో భూ వివాదాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ముందుగా గ్రామ సరిహద్దుల నిర్ధారణ రీ సర్వే ప్రక్రియలో తొలుత గ్రామ బౌండరీని లైసెన్స్‌డ్ సర్వేయర్లు, మండల సర్వేయర్లు కలిసి నిర్ధారిస్తారని అదనపు కలెక్టర్ వివరించారు. అనంతరం ఒక్కొక్క రైతు వారీగా భూముల రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి రైతుకు సంబంధించిన భూ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు భూ హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు.జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎంజాయ్‌మెంట్ రీ సర్వే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మేడిపల్లి మండలంలోని నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రల్ రీ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.రైతుల సందేహాలకు సమాధానాలు రీ సర్వే ప్రక్రియపై రైతులు, గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రీ సర్వే సందర్భంగా రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేసి, వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. రీ సర్వే ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ మునిందర్ , సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సేవలో మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్

- భీమేశ్వరాలయంలో మంత్రి, విప్ ప్రత్యేక పూజలు
- రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారికి ప్రార్థన

వేములవాడ,ఆగస్ట్,29:ప్రజాజ్యోతి.
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థాన అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో



కలిసి శనివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి మంగళహారతులతో స్వస్తివచనాలు పలికి శేషవస్త్రాలతో సత్కరించారు. దర్శనం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. స్వామివారి దివ్య ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా




పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. కొత్తకొండ వీరభద్రస్వామి నక్షత్ర మాల ధరించిన సందర్భంగా వేములవాడకు వచ్చినట్లు వెల్లడించారు. కాకతీయుల కాలం నాటి విశిష్టమైన చరిత్ర కలిగిన కొత్తకొండ క్షేత్రం మన సంస్కృతి, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక అని, ప్రజలందరూ ఇటువంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆధ్యాత్మిక భావనతో ముందుకు సాగుతోందన్నారు. ఓటు హక్కుపై పారదర్శకత అవసరం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలు, రాజకీయ పార్టీలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హత ఉన్న ప్రతి పౌరుడి పేరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని సూచించారు. పేర్లు, స్పెల్లింగ్ తప్పులు ఉన్నా లేదా అధికారుల నుంచి నోటీసులు అందినా వెంటనే తగిన ఆధారాలతో అధికారులను సంప్రదించి సవరించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయిలో పర్యటిస్తూ ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. గతంలో కొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల పునర్విమర్శపై అనేక వివాదాలు, ఆరోపణలు వచ్చాయని గుర్తుచేసిన మంత్రి, తెలంగాణలో ఈ ప్రక్రియ పూర్తి నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో సెప్టెంబర్ 26,27,28,29 తేదీలలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

వేములవాడ,ఆగస్ట్,29:ప్రజాజ్యోతి.
రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల సన్నాహకం పై వేములవాడ పట్టణంలో త్రినేత్ర ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం. సెప్టెంబర్ 26,27,28,29 రోజుల్లో వేములవాడ పట్టణంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల ,హైదారాబాద్ లోని మరో జట్టుకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారు. బాయ్స్ 34 జట్లు, గర్ల్ 34 జట్లు పోటీలలో పాల్గొంటాయి. సుమారు 1358 మందితో



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహిస్తున్నాం. మొన్నటి రోజున రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించుకున్నారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువత క్రీడా మైదానంలో ఎక్కువగా గడపలనీ కోరుకుంటున్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఒక పండుగ వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో రాణించేలా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని కమిటీలు వేసుకొని ముందుకు పోతాం. రాష్ట్ర మంత్రులు, శ్రీహరి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు రానున్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల్లో పాల్గొనాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న యువత, క్రీడాకారులు రానున్న రోజుల్లో ఒలంపిక్ లో ఆడేల సీఎం కప్ నిర్వహించారు. జిల్లా ప్రజలు ప్రముకులు పాల్గొని విజయవంతం చేయాలి. ప్రతి ఒక్కరికి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు పోతాం. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.

గంభీరావుపేట ఆగస్టు 29 (ప్రజా జ్యోతి) గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలుగు కవి మరియు వ్యవహారిక భాషోద్యమ పితామహుడుగా "గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు" గారి,163 జయంతిని పురస్కరించుకుని ఈ రోజు కళాశాల లో తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.రామ్మూర్తి తెలుగు భాషను ప్రోత్సహించడానికి ఆయన తన జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేశారు.తెలుగు భాష గొప్పతనాన్ని, చరిత్రను, మరియు సంస్కృతి గురించి తెలుసుకోవడానికి, భాష యొక్క అందాన్ని అభినందించడానికి, తెలుగు మాట్లాడే సమాజానికి భాష పరిరక్షణ, ప్రచారం పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించడానికి గిడుగు వెంకట రామ్మూర్తి మరియు ఇతర తెలుగు రచయితల సేవలను గుర్తుచేసుకోవడానికి కూడా ఇది ఒక రోజన్నారు.దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా వెలుగొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష. ఆంధ్రప్రదేశ్ అధికారిక భాష చట్టం ద్వారా 1966 లో తెలుగు ను రాష్ట్ర అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం లోను తెలుగును అధికారిక



భాషగా గుర్తించారు. ఇక 2008 లో కన్నడ తో పాటు తెలుగును ప్రాచీన భాష గా గుర్తించారు. హిందీ , బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ.. ఇతర దేశాల్లోనూ పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడేవారు ఉన్నారు.తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందన్నారు.
ఈ కార్యక్రమాన్ని తెలుగు విభాగం దీపిక, భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించిందుకు అధ్యాపక బృందం అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ .కె. వి.భిక్షమయ్య,ఎ.మనోహర్, బి.శ్రీనివాస్, మహేష్,కృష్ణ ప్రసాద్, శంకర్, అఖల్య, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండల స్థాయి కే జి ఎఫ్ పాఠశాల క్రీడల పోటీలు....

ఎల్లారెడ్డిపేట ఆకాస్ 29 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ లో మండల స్థాయి హెచ్ జి ఎఫ్ పాఠశాల క్రీడా పోటీలను సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు జడ్పిహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎల్లారెడ్డిపేట మండల ఎంఈఓ గాలి పెల్లి కృష్ణ హరి తెలియజేశారు. మొదటిరోజు అండర్ 14 అండర్ 17 విభాగాల్లో కబడ్డీ మరియు వాలీబాల్ కోకో పోటీలను నిర్వహించబడతాయి. రెండవ రోజు బుధవారం బాలుర అండర్ 14 అండర్ 17 విభాగంలో కబడ్డీ వాలీబాల్ మరియు కోకో పోటీలను నిర్వహించబడతాయి .మూడవరోజు గురువారం బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు .వయసు అర్హత 2013 అండర్ 14 జన్మించిన విద్యార్థిని విద్యార్థులు అండర్ 17 2010 తర్వాత జన్మించిన విద్యార్థి విద్యార్థులకు అర్హులు ముఖ్య గమనిక పోటీలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు ఎవరి లంచ్ బాక్స్ వారే తప్పనిసరి తీసుకొని రావాల్సిందిగా తెలియజేయునది మండల పరిధిలోని అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొని విజయవంతం చేయలాఅని నిర్వాహకులు



కోరారు దీనిపై మరిన్ని వివరాలు మండల కన్వీనర్ ఎండి అక్బర్ 7702579180 సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

# నీట్ పీజీ పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు.

### పరీక్ష కేంద్రం వద్ద అధికారులు సమన్వయంతో పని చేయాలి

### లోపలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దపల్లి ప్రతినిధి ఆగష్టు 29 ప్రజాజ్యోతి;
జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న నీట్–పీజీ 2026 పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం డీసీపీ రామ్‌రెడ్డితో కలిసి పెద్దపల్లి మండలం పెద్దకల్వలలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి బందారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్–పీజీ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 7:30 గంటల నుంచి 8:45 గంటల వరకు మాత్రమే పరీక్షా హాల్లోకి అనుమతిస్తామని చెప్పారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డుతోపాటు ఒరిజినల్ పర్మినెంట్, ప్రొవిజనల్ ఎంబీబీఎస్ అర్హత ధ్రువీకరణ పత్రం, దాని స్వీయ ధ్రువీకరించిన జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. ప్రవేశపత్రాన్ని నిర్దేశిత విధంగా ఒకే ఏ4 పేపర్‌పై రంగుల్లో ముందు, వెనుక ముద్రించుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని టీజీఎస్ సీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఆరోగ్య సహాయకులను ఏర్పాటు చేసి అవసరమైన వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ నిఘా, మొబైల్ జామర్లు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి అభ్యర్థికి హెచ్‌హెచ్ఎండీ తనిఖీ, మాన్యువల్ బాడీ ఫ్రిస్కింగ్ నిర్వహించాలని తెలిపారు. నమోదు



సమయంలో ఆధార్ ధ్రువీకరణ, ఫొటో, ఎడమ చేతి బొటనవేలు ముద్ర, ముఖ గుర్తింపు, బార్‌కోడ్ స్కానింగ్ వంటి నిర్దేశిత ప్రక్రియలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, గడియారాలు, ఆభరణాలు, షూస్‌ను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్ష పర్యవేక్షణ కోసం జిల్లాలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నపత్రం ఐదు సమయ పరిమితి విభాగాలుగా ఉంటుందని, ఒక్కో విభాగానికి 42 నిమిషాల సమయం ఉంటుందని చెప్పారు. అభ్యర్థులకు నీళ్ల సీసా అందిస్తామని, రఫ్ షీట్, పెన్ను అందించబడవని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందు నమోదు ప్రక్రియ పూర్తైన అనంతరం అభ్యర్థులకు బయో బ్రేక్‌లకు అనుమతి ఉండదని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ రాజయ్య, సుల్తానాబాద్ తహసిల్దార్ బషీరుద్దీన్, రామగిరి తహసిల్దార్ సుమన్, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు షాది ఖానా సమస్యలు తెలిపిన నూతన కమిటి




**కారేపల్లి, ఆగష్టు 29, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల షాదీ ఖానా నూతన కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ ఎండి. యాకూబలి ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను శనివారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మైనారిటీల సమస్యలపై, షాది ఖానాలో చేపట్టవలసిన పనుల గురించి ఎమ్మెల్యేకి వివరించారు , ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు), మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, షేక్ షఫీ, షేక్ యాకుబ్ పాషా, షేక్ ఖదీర్, షేక్ జానీ, గూగులోత్ భీముడు, కృష్ణ, మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### మాదక ద్రవ్యాల
## దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన

☆ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి -- ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి అని ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై పడే తీవ్ర ప్రభావాలు, భవిష్యత్ జీవితంపై కలిగే దుష్పరిణామాలపై పలు పాఠశాలల విద్యార్థులకు,సిబ్బందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో పాండురంగపురం, బల్లెపాలి గ్రామంలోని పలు పాఠశాలలో ఖానాపురం హవెలి పోలీసుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..విద్యార్థులకు సురక్షితమైన, మాదక ద్రవ్యాల రహిత వాతావరణాన్ని కల్పించడంతో పాటు, మాదక ద్రవ్యాలపై స్థానిక సమాజంలో అప్రమత్తతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్‌కు అలవాటు పడటం వల్ల ఎదురయ్యే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక సమస్యలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో పాఠశాల పరిసర ప్రాంతాలలో, ప్రాంగణానికి సమీపంలోని దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల ఆనవాళ్లను గుర్తించేలా తనిఖీలు చేపట్టారు.

## విద్యాలయాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**కారేపల్లి,ఆగష్టు29, ప్రజా జ్యోతి:** దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రపంచానికి ఎందరో మహానుభావులు చాటి చెప్పారని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి,కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి జి. ఝాన్సీ సౌజన్య అన్నారు. శనివారం సింగరేణి మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేనెలొలుకు తెలుగు భాష అంటే ప్రతి ఒక్కరూ ఇష్టపడే భాషగా గుర్తింపు పొందింది అన్నారు. తెలుగు భాషను రాయడంతో పాటు నేర్చుకోవడం ఎంతో సులువు అని అందుకే ప్రతి ఒక్కరూ ఈ తెలుగు భాష పై మక్కువ చూపుతారన్నారు. తెలుగు భాష ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నృత్య పోటీలతోపాటు నాటిక,పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు,కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### సిపిఎం సానుభూతిపరుడు చెరుకుపల్లి
## వీరస్వామి మృతి: సిపిఎం పార్టీకి తీరనిలోటు

☆ నివాళులర్పించిన సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

**పాలేరు ఆర్.సీ ఆగష్టు29 ప్రజాజ్యోతి** సిపిఎం సానుభూతిపరుడు చెరుకుపల్లి వీరస్వామి(90) మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తెలిపారు. మండలంలోని మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం సిపిఎం సానుభూతిపరుడు చెరుకుపల్లి వీరస్వామి మృతి చెందిన విషయం తెలుసుకొన్న సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ శనివారం మల్లెపల్లి గ్రామానికి చేరుకొని వీరస్వామి మృతదేహానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీకి ఈ ప్రాంతంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మానరావు, మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, గ్రామ శాఖ కార్యదర్శి చీర్ల రాధాకృష్ణ, శాఖ సభ్యులు, పార్టీ సానుభూతిపరులు పాల్గొని నివాళులర్పించారు.





# లారిని డీకొట్టిన కారు

☆ గ్రీన్ ఫీల్డ్ హైవే పై వరస రోడ్డు ప్రమాదాలు

**వేంసూరు ఆగష్టు 29 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని అడసర్లపాడు సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేపై శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ప్రమాద సమయంలో ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకరికి గాయాలయ్యాయి. గ్రీన్‌ఫీల్డ్ హైవేపై తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కారణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు. హైవేపై ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు చేపట్టి ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# భద్రాచలంలో ప్రారంభమైన పుష్కర ఘాట్ల నిర్మాణ పనులు

☆ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్

☆ రు. 46.65 కోట్ల నిధులతో ముదుదశల్లో ఘాట్ నిర్మాణాలు

☆ భద్రాచలం ప్రాంతాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుంది

☆ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు







**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగష్టు 29 ,(ప్రజాజ్యోతి)** 2007వ సంవత్సరంలో రానున్న గోదావరి పుష్కరాలు సందర్భంగా భక్తుల సౌకర్యార్థం భద్రాచలం పుష్కర ఘాట్ నిర్మాణ పనులు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఈ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు లు లాంఛనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు 2027 కు మూడు విడతలుగా పనులను శ్రీకారం చుట్టామని తెలిపారు. అందులో భాగంగా తొలి విడుత పనులు రు. 46.65 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందని పేర్కొన్నారు. రెండో విడత పనులు రు. 1.75 కోట్లు,మూడో విడత పనులు రు. 60 లక్షలు మొత్తం రు. 49కోట్లతో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చ్ నెల లోపు ఈ పనులన్నీ పూర్తి కానున్నాయని వెల్లడించారు. మొదట భద్రాచలంలో పుష్కర ఘాట్ పనులు, అనంతరం దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల, బూర్గంపాడు మండలంలో మోతే పట్టి నగర్ ప్రాంతాలలో ఘాట్ పనులు కొనసాగుతాయన్నారు. చివరగా ములుగు జిల్లాలోని చిన్నరావిగూడెం, రామానుజావరం, రామచంద్రాపురం ప్రాంతాలలో పుష్కర ఘాట్ పనులు జరగనున్నాయని తెలిపారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో వచ్చే ఏడాది 2027 జూన్, జూలై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాల భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పనులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సరిహద్దు ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం ప్రాంతాలలో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి మరమ్మత్తు పనులు రు. 351 కోట్లతో కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు జరుగుతున్న దేవాలయ మరమ్మత్తు పనులపై జిల్లా కలెక్టర్ అంకిత్, అధికారులు సమీక్షిస్తూ పనులు వేగవంతంగా చేపడుతునట్లు తెలిపారు. అదేవిధంగా గోదావరి పుష్కర పనులు సకాలంలో పూర్తిచేసేలా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ముఖ్యంగా ఆర్ అండ్ బి అధికారులు భద్రాచలం కరకట్ట ప్రాంతంలో సర్వీస్ రోడ్డు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేలా ప్రణాళిక చేపట్టి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం స్నానాల ఘాట్, మరుగుదొడ్లు తదితర వసతులన్నీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతాన్ని కంటికి రెప్పలా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆలయ ఈ.వో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ సీ.ఈ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఈ మహేశ్వర రావు, డీ.ఈ సబ్ డివిజన్ -1భాగ్యరాజ్ రాథోడ్, ఈ.ఈ జానీ, భద్రాచలం సర్పంచ్ పునేం కృష్ణ, పంచాయతీ ఈ.వో శ్రీనివాస్,తహసీల్దార్ రవి,వార్డు సభ్యులు సుబ్బా రావు, స్థానికులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్,ఏ.ఈ.ఈ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్

☆ వైద్య పరీక్షలు నిర్వహించి డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

☆ గంజాయి అమ్మకాలు, రవాణా, సేవనంపై పోలీసులకు సమాచారం ఇవ్వాలి

☆ గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి: సీఐ తాటిపాముల సురేష్




**ఇల్లందు, ఆగష్టు 29 (ప్రజా జ్యోతి)** గంజాయి సేవనానికి పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులను ఇల్లందు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ వివరాలను వెల్లడించారు. గంజాయి సేవనాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఇల్లందు పరిసర ప్రాంతాల్లో పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో వీరిని గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, ఇల్లందు డీఎస్పీ యు వెంకన్న బాబు పర్యవేక్షణలో పోలీసులు గంజాయి సేవించే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా పోలీస్ శాఖ చేపట్టిన తనిఖీల్లో ఐదుగురు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

**వైద్య పరీక్షల్లో నిర్ధారణ**

గంజాయి సేవిస్తున్న ఐదుగురుని అదుపులోకి తీసుకోని వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. వారికి కౌన్సెలింగ్ నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.

**డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు**

గంజాయి వ్యసనం నుంచి బయటపడేలా వారికి అవసరమైన చికిత్స, పునరావాసం అందించేందుకు డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

**గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం**

గంజాయి అమ్మకాలు, అక్రమ రవాణా, సేవనం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించే వ్యక్తులు, సరఫరా చేసే ముఠాలు, సేవించే వారి కదలికలపై నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, సేవనానికి సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అదేవిదంగా గంజాయి నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్ఐ ఉమ, సిబ్బంది లాల్‌సింగ్, రవికుమార్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## భూములంకలో ఆరోగ్య శిబిరం




**చర్ల, ఆగష్టు 29 :(ప్రజా జ్యోతి):** చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భూములంక గ్రామంలో శనివారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. చర్ల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆదేశాల మేరకు మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ తులసి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ రకాల చిన్నపాటి అనారోగ్య సమస్యలతో వచ్చిన 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు, మందులు అందించారు. ఈ సందర్భంగా ఏంఎల్ హెచ్ పీ తులసి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆహార పదార్థాలను వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలతో బాధపడితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవడంతో పాటు టి -హబ్ ద్వారా నిర్వహించే రక్త పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ప్రజలకు వివరించారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్యుల సూచనల మేరకు మందులను క్రమం తప్పకుండా వాడాలని, ప్రతిరోజూ తగిన వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, ఆశా కార్యకర్త సూర్యకాంతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**చర్ల, ఆగష్టు 29 :(ప్రజా జ్యోతి):** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని చర్లలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు పామర్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు జాన్‌మణి ఆధ్వర్యంలో విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కొత్తగూడెం కలెక్టరేట్లో
## ఆహార లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా

☆ వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా ఆహార లైసెన్స్‌బి రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి

☆ ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్



**కొత్తగూడెం కలెక్టరేట్ ఆగష్టు 29 ప్రజాజ్యోతి** కొత్తగూడెం జిల్లాలో వ్యాపారం చేస్తున్న ప్రతి షాపు యజమాని ఆయా షాపులకు ఆహార లైసెన్స్ బి ఎఫ్ ఎస్ ఏ ఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్ శనివారం విలేకరులకు తెలిపారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తుల కోసం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో లైసెన్స్ బిరిజిస్ట్రేషన్ పొందేందుకు ఈనెల 31న సోమవారం లైసెన్స్ బిరిజిస్ట్రేషన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు, కావున జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సంస్థలు, బేకరీలు, స్వీట్ షాపులు, కిరాణా దుకాణాలు, వీధి ఆహార విక్రయదారులు, ఆహార తయారీదారులు, హోల్‌సేల్ , రిటైల్ వ్యాపారులు, ఈ మేళాను సద్వినియోగం చేసుకుని తమ ఎఫ్ ఎస్ ఏ ఐ లైసెన్స్ / రిజిస్ట్రేషన్ పొందాలని కోరారు. "ప్రతి ఆహార వ్యాపారానికి ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ ఉండటం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా, వినియోగదారులకు సురక్షితమైన , నాణ్యమైన ఆహారం అందించడంలో ముఖ్యమైన భాగం అని శరత్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టెడ్ కార్యాలయంలోని ఐ డి ఓ సి కార్యాలయ సమీపంలో గల రూమ్ నెంబర్ ఎఫ్‌బి3 లో అధికారులను సంప్రదించాలని అదేవిధంగా ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని ఎఫ్ ఎస్ ఓ శరత్ కోరారు.

# తెలంగాణ చెరువుల పునరుద్ధరణ అత్యావశ్యకం

మొదటిపేజీ తరువాయి..

ఆధారిత నిర్వహణ వ్యవస్థను తీసుకురావాలని సిఫారసు చేసింది. చిన్న నీటిపారుదలపై రూపొందించిన నివేదికను కమిషన్ ప్రతినిధి బృందం శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించింది. ఈ సందర్భంగా రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, గంగాధర్, ఎం. భవానీరెడ్డి పాల్గొన్నారు. తెలంగాణలో నీటి భద్రత, వ్యవసాయ రంగ స్థిరీకరణ, గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ అత్యంత అవసరమని కమిషన్ తన నివేదికలో పేర్కొంది. చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక చిన్న నీటిపారుదల చట్టాన్ని రూపొందించాలని సూచించింది. చెరువుల పూర్తి నీటి నిల్వ మట్టం సరిహద్దులను తక్షణమే గుర్తించి, ఆక్రమణలను తొలగించి శాశ్వతంగా పరిరక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, చిన్న చెరువులు, ఇతర చిన్న నీటి వనరులను పెద్ద నీటిపారుదల వ్యవస్థలతో అనుసంధానించే విధానాన్ని రూపొందించాలని కమిషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంగా గత రెండేళ్లలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రభుత్వానికి అందించిన సూచనలను కమిషన్ బృందం ముఖ్యమంత్రికి వివరించింది. కమిషన్ పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిపై మరింత దృష్టి పెట్టాలని, ఉద్యానవన పంటల సాగును పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుల ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుపైనా కమిషన్ ప్రత్యేకంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. చెరువుల పునరుద్ధరణతో పాటు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే అంశాలపై కూడా కమిషన్ మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఘనంగా మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత హాకీ దిగ్గజం, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్, క్రీడా శాఖ అధికారులు, హాకీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి మంత్రి వాకిటి శ్రీహరి, చైర్మన్ శివసేన రెడ్డి, సోనిబాలదేవి, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్,




అధికారులు, క్రీడాకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ హాకీ లీగల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. భారతీయ క్రీడాస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. ధ్యాన్‌చంద్ తన అద్భుతమైన ఆటతీరు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితం ప్రతి క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆటలపై మక్కువ, ఏకాగ్రత, క్రమశిక్షణ ఉంటే విజయాన్ని సాధించవచ్చని మంత్రి అన్నారు. ప్రస్తుత తరం యువత సోషల్ మీడియా రీల్స్‌పై కాకుండా తమ భవిష్యత్తు కోసం క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రీల్స్ కోసం కాకుండా.. రియల్ లైఫ్ కోసం ఆటలు ఆడండని మంత్రి యువ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో? తెలంగాణను క్రీడారంగంలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతులు, శిక్షణ, ప్రోత్సాహం అందిస్తూ తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

## ఆసియా క్రీడల ముంగిట భారత బృందానికి షాక్

### ప్రాక్టీస్‌లో గాయంతో నీరజ్ చోప్రా పోటీలకు దూరం

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): ఆసియా క్రీడల ముంగిట భారత బృందానికి షాక్ తగిలింది. జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా గాయపడ్డాడు. శిక్షణ సమయంలో అతడి చీలమండ లిగమెంట్‌కు గాయమైంది. దీంతో సెప్టెంబరులో జరగనున్న ఆసియా క్రీడలకు దూరం కానున్నాడు. ఈ విషయాన్ని నీరజ్ చోప్రా శనివారం సోషల్ మీడియా ద్వారా తెలియజేశాడు. ఎంతో కష్టపడిన తర్వాత లుసానె డైమండ్ లీగ్‌లో ఈ సీజన్‌లో అత్యుత్తమ (88.05 మీటర్లు)త్రోను అందుకున్నట్లు అనిపించింది. దురదృష్టవశాత్తు ఆ తర్వాత కొద్ది కాలానికే శిక్షణ సమయంలో నా చీలమండ వద్ద లిగమెంట్ చిట్లిపోయింది. వైద్యుడితోపాటు నా టీమ్‌తో చర్చించిన అనంతరం ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఇది నిరాశ కలిగించే విషయం. నా ఆటలో రిథమ్‌ను అందుకునే దశకు చేరుకున్నానని భావిస్తున్న తరుణంలో ఇలా జరగడం బాధాకరం. ఇప్పుడు నా దృష్టి పూర్తిగా కోలుకోవడం, మరింత దృఢంగా తిరిగి రావడంపైనే ఉంది' అని నీరజ్ చోప్రా పేర్కొన్నాడు. ఈ గాయం కారణంగా సెప్టెంబరు 5న బ్రసెల్స్‌లో జరగనున్న డైమండ్ లీగ్ ÷నైల్‌కు కూడా నీరజ్ దూరంకానున్నాడు. సెప్టెంబరు 11 నుంచి 13 వరకు జరగనున్న ప్రపంచ అ÷-లథెటిక్స్ అల్టిమేట్ ఛాంపియన్‌షిప్స్‌లోనూ పాల్గొనడం లేదు. ఆసియా క్రీడలు సెప్టెంబరు 19 నుంచి జపాన్‌లో ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై దానం ఆగ్రహం

### అధికారుల తీరుపై మండిపాటు

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): ఖైరతాబాద్ డబుల్ బెడ్ రూంల లక్కీ డ్రాలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బంజారాహిల్స్ కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో ఖైరతాబాద్ గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక కోసం లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని లక్కీ డ్రా ద్వారా లబ్ధిదాలను ఎంపిక చేయాల్సి ఉంది. అయితే ఎమ్మెల్యే రాకముందే అధికారులు లక్కీ డ్రాను ప్రారంభించారు. దీనిపై దానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను వచ్చేలోపే గృహలక్ష్మి లక్కీ డ్రా ప్రారంభించడంపై దానం నాగేందర్ మండిపడ్డారు. ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగకుండా డ్రా ఎలా ప్రారంభిస్తారని అధికారులపై సీరియస్ అయ్యారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన దానం నాగేందర్.. కార్యక్రమం మధ్యలోనే అలిగి వెళ్లిపోయారు.

# ఇంద్రవెల్లి సాక్షిగా తుడుందె బ్బ యుద్ధం మొదలు అ యింది

### రాష్ట్ర వ్యాప్త ఐటీడీఏ కేం ద్రాలలో ఆదివాసీ మార్చ్ : వేలాదిగా కదిలి రండి
### తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షు లు డా.అరుణ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్క బాబురావు

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 29, (ప్రజా జ్యోతి ) ఆదివాసి గిరిజనులు తమ సమస్యల సాదన కోసం ఉ ద్యమాన్ని తీవ్రతరం చేసేం దుకు కార్యచరణను రూ పొందించారు. శాంతి యుత పోరాటం ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచే విదంగా ఉ ద్యమం చేపట్టేందుకు సిద్ధ మయ్యారు. ఈ ఉద్యమం లో ప్రతీ ఆదివాసీ గిరిజను డు పాల్గొని తన గోడు, డి మాండ్ వినిపించాలని నా యకులు పిలుపునిచ్చారు.
ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ)రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఐటీడీఏ కేంద్రాలలో బారి "ఆదివాసి మార్చ్" కా ర్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేయాలని కోరుతూ శనివారం కర ప త్రం, పోస్టర్ లనుఇంద్రవెల్లి అమరుల స్థూపం ప్రాంగణం లో ఆవిష్కరించారు. సెప్టెం బర్ - 7 ఏటూరు నాగారం, సెప్టెంబర్ - 16 ఉట్నూర్, సె ప్టెంబర్ - 21 భద్రాచలం, సెప్టెంబర్ - 28 మన్ననూరు ఐటిడిఏ కేంద్రాలలో అధివా సి ల మార్చ్ ల నిర్వహణ చే యనున్నట్లు తుడుందెబ్బ తెలిపింది. ఈ కార్య క్రమం లో రాష్ట్ర అధ్యక్షులు డా.మై పతి అరుణ్ కుమార్, జాతీ య ప్రధాన కార్యదర్శి సిద్ధ బోయిన లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు పెందూరూ దాథిరావ్, రగల్ జెండా చై ర్మన్ మెస్రం నాగ్ నాథ్, ప్ర ధాన కార్యదర్శి పురక చి




త్రులు హాజరయ్యారు. అ నంతరం డా.అరుణ్ కుమా ర్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఆదివాసీల మనుగడ దిన దిన గండంగా మారింది అని ఎన్ని ర్యాలీ లు బహిరంగ స భలు నిర్వహణ చేసి ఆదివా సీల సమస్యలను విన్నవిం చినా కానీ రాష్ట్ర ప్రభుత్వం దున్న పోతు మీద వర్షం ప డ్డ చందంగా వ్యవహరిస్తుం ది అని అన్నారు. అందుకే పోరాటాలు ఉధృతం చేయ టం కోసం రాష్ట్ర వ్యాప్త ఉ ద్యమాలకు పిలుపు ఇచ్చాం అన్నారు. 1976 నుండి 20 26 వరకు 50 ఏళ్ళుగా ఆది వాసీల రిజర్వేషన్ లను దో చుకుంటున్న లంబాడి లను ఎస్టీ ల నుండి తొలగించటం కోసం ప్రత్యేక కమిషన్ ను నియమించాలని "5" వ షె డ్యూల్ ప్రాంత ఉద్యోగాల లో 29 శాఖల జీవోలను ట్రై బల్ అడ్వైసరి కమిటీ (టిఏ సి ) తీర్మానం ద్వారా ప్రత్యేక చట్టం చేయాలని, ఐటీడీఏ ద్వార నే ఉద్యోగాల బర్తీ ప్రక్రియ, ప్రమోషన్ లు బది లీలు చేయాలనీ, కానిస్టేబు ల్ ఉద్యోగాలలో 75 పర్సం ట్ వాట, ఏజెన్సీ డిఎస్సి ఏ ర్పాటు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరి వి కాస్ బోర్లు దింపాలనీ, గోదా వరి నది పై కట్టిన ప్రాజెక్ట్ ల లో తుపాకుల గూడెం, దేవా దుల కాళేశ్వరం నుండి ఆది వాసీ ప్రాంత రైతులకు సాగు నీరు ఇవ్వాలని, బిటిపిఎస్, కెటిపిఎస్, బిపిఎల్, దేవా పూర్ సిమెంట్ ఫ్యాక్టరీలో సింగరేణి లలో అధివాసి ల వాట, ఉ ద్యోగాల వాట, త దితర డిమాండ్ లతో ఈ మార్చ్ ల నిర్వహణ చేస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఏఎస్ యు కార్య నిర్వాహక అధ్యక్షులు కనక గణేష్, తుడుం దెబ్బ ఉ పాధ్యక్షులు మెస్రం జైరాం, విద్యార్థి సంఘం మండల అ ధ్యక్షులు గేడం లాలు ప్రసా ద్, తుడుం దెబ్బ మండలం కార్యనిర్వాహనా అధ్యక్షులు కుర్సెంగ రాందాస్, తుడుం దెబ్బ మండల ప్రదాన అధ్య క్షులు మెస్రం సందీప్, పెందు ర్ క్రిష్ణ, పూర్క నగేష్, మెస్రం మోతిరం, కనక రాందాస్, గేడం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ గడువు పొడిగించండి



మొదటిపేజీ తరువాయి..

రెండుసార్లు చదివి వినిపించాలన్నారు. నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు 4 వారాల గడువు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని, మండలస్థాయి అధికారులు ఇచ్చే డాక్యుమెంట్‌నూ ఆమోదించాలని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అదనపు ఈఆర్‌వోలను నియమించాలని కోరారు.

ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను నియమించాలని కోరారు. ÷ూఎఖీ పక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు తొలగిపోకూడదని, అలాగే అనర్హులైన ఓటరు ఎవరూ జాబితాలో చేరకూడదని రేవంత్ రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించే గడువు పొడిగించడంతో పాటు ఓటర్లకు తగిన సమయం, అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు సీఎం లేఖ రాశారు. రాష్ట్రంలో 3 కోట్ల 38లక్షల ఓటర్లు ఉండగా అందులో 73 లక్షల 39వేలు మృతి, డూప్లికేట్, ఆబ్‌సెంట్, ఇతర ప్రాంతాలకు షిఫ్టయిన ఏఎస్‌డీడీ కేటగిరీలో పెట్టారని సీఈసీకి రాసిన లేఖలో సీఎం వివరించారు. అన్‌మ్యాపింగ్, అనామలిస్ కేటగిరీల్లో మరో 92 లక్షల 86 వేల మందికి నోటీసులు ఇస్తున్నారన్నారు.
సుమారు మూడో వంతు ఓటర్లు నిరూపించుకోవడం లేదా ఓటు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ఏఎస్‌డీడీ కేటగిరీలో సుమారు 62 శాతం అంటే 45 లక్షల 19 వేల మంది శాశ్వతంగా షిఫ్ట్ అయిన కేటగిరీలో పెట్టారన్న సీఎం ఓటర్ల పరిశీలన విధానంలో పలు లోపాలున్నాయన్నారు. తాత్కాలికంగా బయటకు వెళ్లిన వారు శాశ్వతంగా షిఫ్టెడ్‌కు తేడా చూపలేదన్నారు. బీఎల్ఓలు వెళ్లిన సమయంలో ఏదైనా పనిపై తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని కూడా శాశ్వతంగా షిఫ్టెడ్‌గా పెట్టారన్నారు. నిజంగా శాశ్వతంగా అడ్రస్ మారిన వారు కొత్త ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకునేలా సహకరించకుండా అప్పటి వరకున్న చోట ఓటు తొలగించారని సీఎం వివరించారు. నివాసం మారిన వారికి నోటీసు ఇవ్వకుండానే తొలగించారన్నారు. దీనివల్ల ఓటర్లు పోలింగ్ రోజున కేంద్రానికి వెళ్లే వరకు తమ ఓటు పోయిందన్న విషయం తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లోనే రాష్ట్రంలోని మొత్తం ఏఎస్‌డీడీ ఓటర్లలో 58.6 శాతం, పరిశీలన నోటీసుల్లో 41.9 శాతం ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు, వివాహాలు, తాత్కాలిక నివాస మార్పుల కారణంగా పట్టణ ప్రాంతాల్లో అనేక మంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున సవరణ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమీప భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు లేనందున ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించేందుకు తగిన సమయం ఉందని ముఖ్యమంత్రి లేఖలో తెలిపారు. ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉన్న అభ్యంతరాలు, ఫిర్యాదుల గడువును మరో నాలుగు వారాలు పొడిగించడంతో అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని సవరించాలని రేవంత్‌రెడ్డి కోరారు. పల్లెలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం చేయాలన్న రేవంత్‌రెడ్డి కనీసం రెండుసార్లు గ్రామసభలు, వార్డు కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి ముసాయిదా ఓటర్ల జాబితాలను బహిరంగంగా చదివి వినిపించాలని ముఖ్యమంత్రి కోరారు. కూలీలు, వలస కార్మికులు, వయోవృద్ధులు డాక్యుమెంట్లను సమర్పించేందుకు వారం సమయం సరిపోదని, కనీసం మూడు నుంచి నాలుగు వారాల సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గ, పోలింగ్ కేంద్రం స్థాయిలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, ఓటర్లకు అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడంతో పాటు వాటిని పొందేందుకు సహకరించాలని సూచించారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను అంగీకరించకపోవడం వల్ల పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్న సీఎం మండల స్థాయిలో సులభంగా లభించే ఇతర పత్రాలను కూడా ఆమోదించేలా ఆధారాల జాబితాను సవరించి విస్తరించాలని సూచించారు. హైదరాబాద్‌లో నియోజకవర్గానికి 78 వేలకుపైగా నోటీసులు అందుకుంటున్న వారు ఉన్నందున కొద్దిమంది ఈఆర్‌వోలు సరిపోరన్నారు. అదనపు ఈఆర్‌వోలను కూడా నియమిండంతో పాటు నోటీసుల్లోనే విచారణ తేదీ, సమయాలను పేర్కొంటూ క్షేత్రస్థాయిలో విచారణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అర్హత ఉన్న ప్రతీ ఓటరుకు న్యాయం జరిగేలా కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు, గ్రామసభల నిర్వహణతో పాటు ఇతర అవసరమైన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో స్పష్టం చేశారు.

# కన్నీటి వ్యధలు

మొదటిపేజీ తరువాయి..

వరద ప్రభావిత ప్రాంతాల్లో తరచూ వర్షాలు పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనూ రెస్క్యూ బృందాలు ఎంతో శ్రమించి 163 మంది విదేశీయులతోపాటు, దాదాపు 2500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు ఆసుపత్రుల



వెలుపల, చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వివరాలను చూసేందుకు కుటుంబాలు బారులు తీరుతున్నాయి. తమకు తెలిసిన వారు ఎవరైనా ఉన్నారేమోననే ఆశతో పేర్లు, ఫొటోలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారు. బతికున్న వారి జాబితాలో తమ వారి పేర్లు కనిపించకపోవడంతో, భారమైన హృదయంతో, మరణించిన వారి ఫొటోలు ఉన్న మరో జాబితా వైపు వెళ్తున్నారు. ఈ హృదయవిదారకమైన దృశ్యాలు చూపరులను కన్నీటి పర్యంతం చేస్తున్నాయి. కాగా, వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా శ్రమిస్తున్నారు. వర్షాలను సైతం లెక్కచేయకుండా, బురదను తవ్వుకుంటూ గల్లంతైన వారి కోసం అన్వేషిస్తున్నారు. అప్పర్ త్రిశూలి 3ఏ జలవిద్యుత్ ప్రాజెక్ట్ వద్ద వందలాది మంది కార్మికులు సొరంగంలో చిక్కుకుపోయారు. అక్కడ టన్నుల కొద్దీ బురద పేరుకుపోయింది. నేపాల్ హోంమంత్రి సుదన్ గురుంగ్ స్వయంగా ప్రొక్లైన్లతో ఆ బురద తొలగింపు పనులను పర్యవేక్షించారు. ఆ టన్నెల్‌లో చిక్కుకుపోయిన 350 మందిని నేపాల్ ఆర్మీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు ఆన్‌లైన్ ఖబర్ అనే న్యూస్ పోర్టల్ పేర్కొంది. మధ్య నేపాల్‌లోని గ్రామాల్లో విధ్వంసం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. భవనాలు కొన్ని అడుగుల మేర బురదలో మునిగిపోయాయి. వాహనాలు సగం వరకు బురదలో కూరుకుపోయాయి. రోడ్లు, ఇతర మౌలిక వసతులు వరద ఉద్ధృతికి కొట్టుకుపోయాయి. ఇక ప్రాణాలతో బయటపడిన వారికి, ఉండడానికి ఓ చోటు, వైద్యం, పోయిన సామగ్రి వెతుక్కోవడం కష్టమైపోతోంది. నువాకోట్ జిల్లాలోని దేవిఘాట్ గ్రామంలో ప్రజలు మోకాళ్ల లోతు బురదలో, శిథిలాల గుండా నడుస్తూ తమ వస్తువుల కోసం వెతుకుతున్నారు. ఒక వ్యక్తి శిథిలాల గుండా గ్యాస్ సిలిండర్ మోసుకెళ్తున్నాడు. ఎందుకంటే అతను ఆ ముంపు నుంచి కాపాడుకోగలిగిన ఏకైక వస్తువు అది ఒక్కటే. ఎక్కడ చూసినా దెబ్బతిన్న ఇళ్లు, విరిగిపడిన విద్యుత్ స్తంభాలు, పాడైపోయిన వాహనాలు కనిపిస్తున్నాయి. ఇది వరద సృష్టించిన మహా విధ్వంసాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది. ప్రస్తుతం త్రిశూలిలో ఏర్పాటు చేసిన ఆర్మీ రిలీఫ్ క్యాంప్ బాధితులకు కాస్త ఆసరాగా మారింది. ఆర్మీ సిబ్బంది పిల్లలకు, వృద్ధులకు సాయం చేస్తున్నారు. వైద్యులు తాత్కాలిక వైద్య శిబిరాల్లో క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. ఈ క్యాంప్‌ల్లోనే గల్లంతైన, మరణించిన, రక్షించబడిన వారి వివరాలను అందిస్తున్నారు. సహాయక చర్యల కోసం 5000 మందికిపైగా నేపాల్ ఆర్మీ సిబ్బందితో కలిపి మొత్తం 11వేల మందికిపైగా భద్రతా సిబ్బంది రంగంలోకి దిగారు. వాతావరణ శాఖ రానున్న రోజుల్లో సాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. ఇది రెస్క్యూ సిబ్బంది పనిని మరింత కష్టతరం చేసే అవకాశం ఉంది. అయినప్పటికీ, గతంలో ఇలాంటి విపత్తులను ఎదుర్కొన్న అనుభవంతో, గల్లంతైనవారిని వెతకడం, బాధితులకు సహాయం చేయడం, పునర్నిర్మాణ ప్రక్రియను ప్రారంభించడంపై నేపాల్ దృష్టి సారించింది. మరోవైపు నేపాల్ సరిహద్దు సమీపంలోని టిబెట్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 7కు చేరింది. మరో 554 మంది గల్లంతయ్యారని టిబెట్ అత్యవసర నిర్వహణ విభాగం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. గల్లంతైన వారిలో 260 మంది విదేశీయులు ఉన్నారని, అయితే వారు ఏ దేశానికి చెందిన పౌరులో వివరాలు ఇంకా తెలియరాలేదని పేర్కొంది. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని వెల్లడించింది. బుధవారం(స్థానిక కాలమానం ప్రకారం) టిబెట్ స్వయం ప్రతిపత్తి ప్రాంతంలోని గైరాంగ్ కౌంటీలో ఆకస్మిక వరదలు సంభవించి, నేపాల్ సరిహద్దు ప్రాంతంలోని గ్రామాలు, పట్టణాలను ముంచెత్తాయి. మరోవైపు, గైరాంగ్ కౌంటీ ప్రాంతం నుంచి 555 మంది పర్యాటకులు, 499 మంది స్థానికులతో సహా 1,000 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చైనా అధికారులు శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఏ పర్యాటకుడు చిక్కుకుపోలేదని అధికారిక మీడియా నివేదించింది. ఇటీవల చైనా- భారత్ మధ్య సంబంధాలు మెరుగుపడిన నేపథ్యంలో, కైలాస మానసరోవర్ యాత్రలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భారతీయ యాత్రికులు టిబెట్‌కు వెళ్లారు. అయితే, టిబెట్- నేపాల్ సరిహద్దులోని ఇమ్మిగ్రేషన్ భవనం ఆకస్మిక వరద తాకిడికి గురైనప్పుడు, కొంతమంది భారతీయ యాత్రికులు అక్కడే ఉన్నారని సమాచారం. మరోవైపు, వరదలో గల్లంతైన పర్యటకులకు సంబంధించిన సమాచారాన్ని, బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయంతో సహా ఆయా రాయబార కార్యాలయాలకు విడుదల చేసే ప్రక్రియలో చైనా ప్రభుత్వం నిమగ్నమైంది. అధికారిక మీడియా నివేదికల ప్రకారం, చైనా నుంచి 2,141 మంది సహాయక సిబ్బంది, 86 మంది నిపుణులను టిబెట్‌లోని విపత్తు ప్రాంతానికి పంపించారు. ప్రత్యేక పరికరాలతో చుట్టుపక్కల ఉన్న కొండచరియలు విరిగిపడే ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేశారు.ఇదిలా ఉండగా, గురువారం, ఛోచెన్ ఖోలా, పురేపు త్సాంగ్పో నదుల సంగమం వద్ద కొత్తగా ఏర్పడిన ఆనకట్ట సరస్సు తెగిపోయి, దిగువ ప్రాంతాలు వరద ముప్పు పొంచి ఉందని చైనా నాలుగో హెచ్చరిక జారీ చేసింది. ఆ ఆనకట్ట సరస్సును నిరంతరం పర్యవేక్షణలో ఉంచడానికి ఐదుగురు సభ్యులతో కూడిన పర్యవేక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967